DATE: 23-01-2022

prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 274

పేజీలు - 10
వెల: రూ 5/-

ఆదివారం

23 జనవరి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



బండి సంజయ్‌పై దాడి ఘటన
లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీ సీరియస్

2లో



ధరణి బాధితులకు అండగా కాంగ్రెస్
వారం రోజుల పాటు భూ పరిరక్షణ ఉద్యమం

5లో

భారత్‌లో స్వల్పంగా తగ్గిన

## కరోనా కేసులు

అయినా మూడు లక్షలకు పైగానే కేసులు

మహమ్మారి కారణంగా 488 మంది మృతి

మాజీప్రధాని దేవేగౌడకు కరోనా

కరోనా టీకాపై కేంద్రం కొత్త మార్గదర్శకాలు

కరోనా వచ్చి తగ్గిన తరవాత 3నెలల వరకు నో వ్యాక్సిన్

2లో



ముంబైలో

## అగ్నిప్రమాదం

అపార్ట్‌మెంట్ 18వ అంతస్థులో మంటలు

ఇద్దరు సజీవ దహనం, ఐదుగురు చికిత్స పొందుతూ మృతి

అగ్నిప్రమాద మృతులకు ఆర్థిక సాయం

2లక్షల సాయం ప్రకటించిన కేంద్రం



ముంబయి,జనవరి22: ఆర్థిక రాజధాని ముంబై మహానగరంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. 20 అంతస్తుల అపార్ట్‌మెంట్లో మంటలు చెలరేగి ఏడుగురు మృతిచెందారు. ఇద్దరు సజీవ దహనం కాగా.. మరో ఐదుగురు

- మిగతా 2లో

118 నియోజకవర్గాల్లో

# దళితబంధు

## పథకం అమలుకు చర్యలు వేగవంతం

అధికారులతో మంత్రి, సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

118 నియోజకవర్గాల్లో 1200కోట్లతో అమలుకు కసరత్తు

ప్రతి నియోజకవర్గంలో 100మంది లబ్ధిదారుల ఎంపిక

మార్చి నెలలోగా అమలయ్యేలా సన్నాహాలు

దమ్ముంటే దళితబంధును దేశవ్యాప్తంగా అమలు చేయాలి

దళితబంధుకు బడ్జెట్లో 25వేల కోట్లు: మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్,జనవరి22: దళితబంధు పథకం అమలును తెలంగాణ రాష్ట్ర సర్కార్ వేగవంతం చేస్తోంది. తాజాగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరు కాగా, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి ఎస్.సి. కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీనివాస్, బీ.ఆర్.కె ఆర్ భవన్ నుండి సి.ఎస్ సోమేశ్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 118 శాసన సభ నియోజక వర్గాల్లో దళితబంధు పథకం అమలు చేయాలని నిర్ణయించారు. ప్రతీ నియోజక వర్గంలో కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని 100 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని నిర్ణయించారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెలలో 100 శాతం గ్రౌండింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక శాసన సభ్యుల సలహాతో లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను సంబంధిత జిల్లా ఇంచార్జ్ మంత్రులతో ఆమోదింప చేయాలని సూచించారు. ప్రతీ లబ్ధిదారుడికీ ఏ విధమైన బ్యాంకు లింకేజి లేకుండా 10 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తారు. లబ్ధిదారుడు కోరుకున్న యూనిట్ నే ఎంపిక చేయాలని సూచించారు.ఒక్కొక్క లబ్ధిదారుడికి మంజూరైన రూ.10 లక్షలనుండి పదివేల రూపాయలతో ప్రత్యేకంగా దళిత బంధు రక్షణ నిధి ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలోనే దళిత బంధు ఒక అద్భుతమైన పథకమని మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో దళిత బందుకు రూ. 1200 కోట్ల కేటాయించామన్నారు.

- మిగతా 2లో

## దేశ ప్రగతిలో కలెక్టర్ల పాత్ర కీలకం

స్థానిక యంత్రాంగం జట్టుగా పని చేస్తేనే సత్ఫలితాలు

అభ్యుదయకాంక్ష ఉన్న అధికారులు చరిత్ర సృష్టిస్తున్నారు

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోడీ




న్యూఢిల్లీ,జనవరి22: దేశాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకుగల అడ్డంకులను అభ్యుదయ కాంక్షగల జిల్లాలు తొలగిస్తున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రశంసించారు. సుపరిపాల నకు జిల్లా యంత్రాంగం చాలా అవసరమని చెప్తూ, పథకాలను మెరుగ్గా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగం దోహదపడుతుందన్నారు. క్షేత్ర స్థాయి సందర్శన, తనిఖీలకు సవివరమైన మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమైన ప్రభుత్వ

- మిగతా 5లో

కాశ్మీర్‌కు త్వరలో

## రాష్ట్ర హోదా

త్వరలోనే అక్కడ ఎన్నికలు నిర్వహిస్తాం: అమిత్ షా



5లో


## పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లకు పదోన్నతి

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

హైదరాబాద్,జనవరి22: రాష్ట్రంలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

- మిగతా 2లో

## ప్రజానాడి





## తెలంగాణలో 45,567 మందికి కరోనా లక్షణాలు

అధికారులకు కరోనాతో ఆందోళన

వర్క్‌ఫ్రమ్ హోమ్‌లో చాలామంది ఉద్యోగులు

కొత్తగా 4,393మందికి పాజిటివ్

వినోద్ కుమార్‌కు కరోనా

చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్‌కు కరోనా

తాంసి ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ సహా ఆరుగరికి కరోనా

అవసరమైన ఆక్సిజన్ సిద్ధంగా ఉందన్న మంత్రి




హైదరాబాద్,జనవరి22: కరోనా కట్టడిలో భాగంగా ఇంటింటా జ్వర పరీక్ష నిర్వహిస్తున్నారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటివరకు 45,567 మందికి కరోనా లక్షణాలున్నట్టు అధికారులు గుర్తించారు. లక్షణాలున్న ప్రతిఒక్కరికీ హోం ఐసొలేషన్ కిట్స్‌ను అందజేశారు. సర్వేలో చిన్నారులు, పెద్దవారి వివరాలు విడివిడిగా సేకరిస్తున్నారు. ఎక్కువ శాతం పెద్దవారిలోనే కరోనా లక్షణాలున్నట్లు గుర్తించారు. తీవ్ర కరోనా లక్షణాలుంటే వైద్య సిబ్బంది ఆస్పత్రిలో అడ్మిట్ చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. వారం రోజులగా 3 వేలకు పైగా కేసులు నమోదు అవుతున్నాయి. అటు రాజకీయ పార్టీల నేతలు కూడా వైరస్ బారిన పడుతున్నారు. దీంతో రాష్ట్రంలో పొలిటికల్ యాక్టివిటీ తగ్గింది. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ఇప్పటికే బీజేపీ ఆఫీస్ కు తాళం

- మిగతా 5లో

తెలంగాణ ప్రభుత్వం

## కీలక నిర్ణయం

ప్రభుత్వ స్కూళ్లలో రేపటినుండి ఆన్‌లైన్ క్లాసులు నిర్వహణ



హైదరాబాద్,జనవరి22: కరోనా కేసులు భారీగా పెరుగుతోన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సంక్రాంతి సెలవులను జనవరి 30 వరకు పొడగిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వ స్కూళ్ల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం నుంచి పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని ప్రభుత్వం శనివారం ఆదేశాలు జారీ చేసింది. 8,9,10వ తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వాహిచాలని ప్రభుత్వం

- మిగతా 5లో

భారత్‌లో స్వల్పంగా తగ్గిన

# కరోనా కేసులు

అయినా మూడు లక్షలకు పైగానే కేసులు

మహమ్మారి కారణంగా 488 మంది మృతి

మాజీప్రధాని దేవేగౌడకు కరోనా

కరోనా టీకాపై కేంద్రం కొత్త మార్గదర్శకాలు

**కరోనా వచ్చి తగ్గిన తరవాత 3నెలల వరకు నో వ్యాక్సిన్**



న్యూఢిల్లీ,జనవరి22: భారత్‌లో కరోనా మహమ్మారి విజృంభణతో రోజురోజుకూ కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా రోజువారి కేసుల సంఖ్య మూడు లక్షలకుపైగా నమోదవుతున్నాయి. గడిచిన 24 గంటల్లో కేసుల సంఖ్య కాస్త తగ్గడం కొంత ఊరటనిచ్చే అంశంగా చూడాలి. ఇదే క్రమంలో పిల్లలకు వ్యాక్సిన్‌తో పాటు బూస్టర్ డోస్ కూడా కొనసాగుతోంది. ఇది సాధారణ వైరస్‌గా మారుతోందన్న నిపుణుల పరిశోధనలు ఊరటనిస్తున్నాయి. దేశవ్యాప్తంగా శుక్రవారం 3,37,704 కేసులు నమోదయ్యాయి. దీంతోపాటు.. ఈ మహమ్మారి కారణంగా నిన్న 488 మంది ప్రాణాలు కోల్పోయారు. గురువారంతో పోల్చుకుంటే.. శుక్రవారం కేసులు, మరణాల సంఖ్య తగ్గింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. కాగా.. దేశంలో పాజిటివిటి రేటు గణనీయంగా పెరుగుతోంది. రోజూవారి పాజిటివిటీ రేటు 17.22 శాతం ఉన్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం దేశంలో 21,13,365 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా నిన్న కరోనా నుంచి 2,42,676 మంది బాధితులు కోలుకున్నారు. తాజగా నమోదైన గణాంకాల ప్రకారం.. దేశంలో మొత్తం కేసుల సంఖ్య 38903748 కి చేరింది. దీంతోపాటు ఈ మహమ్మారి కారణంగా 488884 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో 36291435 మంది కోలుకున్నారనని కేంద్రం తెలిపింది. ప్రస్తుతం దేశంలో రికవరీ రేటు 93.31 శాతంగా ఉంది. దేశంలో కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ సైతం అలజడి సృష్టిస్తోంది. రోజురోజుకూ ఒమిక్రాన్ కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఇప్పటివరకు దేశంలో 10,050 ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయి. గురువారంతో పోల్చుకుంటే.. ఒమిక్రాన్ కేసుల సంఖ్య 3.69 శాతం పెరిగింది. కర్నాటక రాష్ట్రంలో కొవిడ్ కేసుల పరంపర మరిన్ని రోజులు దూసుకుపోనుందని నెలాఖరు లేదా ఫిబ్రవరి తొలివారానికి ఏకంగా రోజూ లక్షమందికి కొవిడ్ పాజిటివ్ ప్రబలే అవకాశం ఉందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుధాకర్ ప్రకటించారు. కొవిడ్ టాస్క్‌ఫోర్స్ నిపుణుల అభిప్రాయం ప్రకారం రాష్ట్రంలో త్వరలోనే రోజూ లక్షమందికి పాజిటివ్ ప్రబలనుందన్నారు. అందుకు అనుగుణంగానే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. రెండు విడతలతో పోల్చితే థర్డ్‌వేవ్ పెను ప్రభావం చూపలేదన్నారు. కేసులు పెరిగాయని, అయితే వ్యాక్సినేషన్ వల్ల ప్రాణనష్టం తప్పిందన్నారు. అయినా నిర్లక్ష్యం చేయరాదన్నారు. కొవిడ్ సోకితే పలు పరిణామాలు ఉంటాయని, ముందుజాగ్రత్తలు పాటించాల్సిందే అన్నారు. ఇకపోతే రాజధాని బెంగళూరులో కొవిడ్ కేసులు ఏమాత్రం తగ్గడం లేదు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 48,049మందికి పాజిటివ్ నిర్ధారణ కాగా బెంగళూరులోనే 29,068మంది ఉన్నారు. తుమకూరులో 2021, హా సన్‌లో 1889, మండ్యలో 1506, కల్బుర్గి 1164, బెంగళూరు గ్రామీణ 1036, ఉడుపి 1018, మైసూరు 915, దక్షిణకన్నడలో 897 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇతర జిల్లాల్లోనూ వందల్లో కేసులు నిర్ధారణ అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 18,115 మంది డిశ్చార్జ్ అయ్యారు. 22 మంది మృతిచెందగా బెంగళూరులో ఆరుగురు, ఉడుపిలో నలుగురు, మైసూరులో ముగ్గురు, హావేరిలో ఇద్దరు, ఏడు జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. మిగిలిన జిల్లాల్లో మృతులు చోటు చేసుకోలేదు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 3,23,143 మంది చికిత్సలు పొందుతుండగా బెంగళూరులోనే 2,23,580 మంది ఉన్నారు. మాజీ ప్రధానమంత్రి, జనతాదళ్ సుప్రీం హెచ్‌డీ దేవెగౌడ కరోన బారిన పడ్డారు. వైద్య పరీక్షల్లో కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్టు ఆయన కార్యాలయం శనివారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. అయితే, ఎలాంటి వ్యాధి లక్షణాలు లేవని, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని పేర్కొంది. ఎనభై ఎనిమిదేళ్ల దేవెగౌడ భారతదేశ 12వ ప్రధానిగా 1996 జూన్ నుంచి 1997 ఏప్రిల్ వరకూ సేవలందించారు. 1994 నుంచి 1996 వరకూ కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన పార్లమెంటులో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. కర్ణాటకలోని హసన్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జేడీ(ఎస్) జాతీయ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు.ఇదిలావుంటే కరోనా వైరస్ నుంచి కోలుకున్న వ్యక్తులకు బూస్టర్ డోస్ ఇచ్చే అంశంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కీలక సూచనలు చేసింది. ఈ మేరకు తాజాగా రాష్ట్రాలకు లేఖ రాసింది. కరోనా నుంచి కోలుకున్న వారికి వచ్చే 3 నెలల వరకు బూస్టర్ డోస్, ముందుజాగ్రత్త డోస్ వేయకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు నూతన మార్గదర్శకాలను కేంద్ర వైద్యారోగ్య శాఖ విడుదల చేసింది. కరోనా సోకిన వ్యక్తులు కోలుకున్న తర్వాత వచ్చే 3 నెలల వరకు వారికి ఎలాంటి వ్యాక్సిన్‌లు ఇవ్వకూడదని ఆ మార్గదర్శకాల్లో పేర్కొంది. కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో.. దేశంలో బూస్టర్ డోస్,ప్రికాషన్ డోస్ ను వేయడం ప్రారంభించారు. ఇదే అంశంపై కేంద్ర వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి వికాస్ షెల్లీ మీడియాతో మాట్లాడారు. కోవిడ్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులకు ప్రికాషన్ డోస్ ఇవ్వడంపై మార్గదర్శకాల కోసం వివిధ వర్గాల నుంచి అభ్యర్థనలు వచ్చాయన్నారు. ఈ మేరకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు.

ముంబైలో

# అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఆసుపత్రిలో మరణించారు. దీంతోపాటు మరో 15 మందికి తీవ్ర గాయలయ్యాయి. కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు



తెలిపారు. సెంట్రల్ ముంబైలోని టార్డియో ప్రాంతంలోని కమల నివాస భవనంలోని 18వ అంతస్తులో శనివారం ఉదయం 7 గంటల సమయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక గాంధీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న 20 అంతస్తుల అపా÷-టం÷-మెంట్ భవనంలో ఈ ఘటనప జరిగింది. ఈ ప్రమాద ఘటనపై బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) అధికారులు వెంటనే స్పందించారు. సమాచారం అందుకున్న వెంటే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి పరుగులు తీశారు. కమల భవనం అపా÷-టం÷-మెంట్ వద్దకు 13 ÷ర్ ఇంజన్లు, ఏడు వాటర్ జెట్టీల లతో చేరుకున్న సిబ్బంది వేగంగా సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఏడుగురు మరణించగా.. 15 మంది గాయపడ్డారని తెలిపారు. చాలా మంది శ్వాసకోశ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వారందరినీ సమీపంలోని భాటియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఆస్పత్రుల్లో చేరినవారిలో కొంతమందికి ఆక్సిజన్ సపోర్ట్ అవసరమైందని వైద్యులు తెలిపారు. మంటలు అదుపులోకి వచ్చినా పెద్ద ఎత్తున పొగలు వస్తున్నట్లు ముంబై మేయర్ కిషోరీ పెడ్నేకర్ తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు పెడ్నేకర్ వివరించారు. ప్రమాదానికి గల కారణాలు స్పష్టంగా తెలియాల్సి ఉందన్నారు. అపార్ట్‌మెంట్ వాసులు నిద్రిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం, మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించాయి. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. అదేవిధంగా గాయపడినవారికి రూ.50,000 చొప్పున అందజేస్తామని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున చెల్లిస్తామని మహారాష్ట్ర మంత్రి ఆదిత్య థాకరే చెప్పారు. ముంబైలోని తార్‌దేవ్ ప్రాంతంలో నానా చౌక్ వద్ద కమల బిల్డింగ్ 18వ అంతస్థులో శనివారం ఉదయం దాదాపు 7.30 గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, దాదాపు 28 మంది గాయపడ్డారు. హారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఈ ప్రమాదంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై దర్యాప్తు జరిపిస్తామని చెప్పారు. మంత్రులు ఆదిత్య థాకరే, అస్లాం షేక్ దర్యాప్తును పర్యవేక్షిస్తారని తెలిపారు. ÷ంగ్రెస్ నేత బాలా సాహెబ్ థోరట్ ఇచ్చిన ట్వీట్‌లో, ప్రమాద వార్త తెలిసి తాను చాలా విచారించానని తెలిపారు. 20 అంతస్థుల భవనంలో అగ్ని ప్రమాదం జరగడం, ఈ సంఘటనలో కొందరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంబంధిత శాఖలన్నీ ప్రమాద స్థలం వద్ద ఉన్నాయని, సహాయక చర్యలు జరుగుతున్నాయని తెలిపారు.

÷-రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. గాయపడినవారికి రూ.50 వేలు చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు.

118 నియోజకవర్గాల్లో

# దళితబంధు



మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే రూ. 100 కోట్లను విడుదల చేసామని తెలిపారు. విడతల వారీగా మిగతా నిధుల విడుదల చేయనున్నట్లు తెలిపిన మంత్రి.. ఇప్పటికే, వాసాల మర్రి, హుజురాబాద్ లలో దళిత బంధు అమలు లో ఉందని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గంలోని చింతకాని మండలం, సూర్యాపేట జిల్లాలోని తిరుమల గిరి మండలం, నాగర్ కర్నూల్ జిల్లాల్లోని చారగొండ మండలం, కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ మండలాల్లో కూడా అమలు చేస్తున్నామని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. దళితబంధు అమలుపై కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దళితబంధు అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని.. 100 మంది లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో దళితబంధుకు రూ.1200 కోట్లు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే రూ.100 కోట్లు విడుదల చేశామని, విడతల వారీగా మిగతా నిధుల విడుదల చేస్తామని ప్రకటించారు. ఒక్కొక్క లబ్ధిదారుడికి మంజూరైన రూ.10 లక్షల నుంచి రూ.10 వేలతో ప్రత్యేక దళితబంధు రక్షణ నిధి ఏర్పాటు చేయాలని కొప్పుల ఈశ్వర్ ఆదేశించారు. మార్చి నెలలోగా ఆయా నియోజకవర్గాల్లో వంద కుటుంబాలకు పథకాన్ని అమలు చేయాలని చెప్పారు. ఇందుకోసం స్థానిక శాసనసభ్యుల సలహాతో లబ్దిదారులను ఎంపిక చేసి జాబితాను సంబంధిత జిల్లా ఇంఛార్జి మంత్రులతో ఆమోదించుకోవాలని తెలిపారు.ప్రతి లబ్దిదారుడికి బ్యాంకు లింకేజి లేకుండా పది లక్షల రూపాయల ఆర్థికసాయంతో కోరుకున్న యూనిట్?నే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఒక్కో లబ్దిదారుడికి మంజూరైన పది లక్షల నుంచి పదివేల రూపాయలతో ప్రత్యేకంగా దళితబంధు రక్షణ నిధి ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. 118 నియోజకవర్గాల్లో పథకం అమలు కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1200 కోట్ల రూపాయలు కేటాయించి అందులో ఇప్పటికే వంద కోట్లు విడుదల చేశారు. మిగతా మొత్తాన్ని విడతల వారీగా విడుదల చేయనున్నారు. మార్చి 31లోగా అన్ని నియోజకవర్గాల్లో దళితబంధు అమలు చేస్తామని మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దళితులపై బీజేపీకి ప్రేముంటే బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ నేతలకు చేతనైతే కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి.. దేశవ్యాప్తంగా దళితబంధును అమలు చేయాలన్నారు. దళితులపై బీజేపీ వివక్ష చూపుతోందని, ఓట్ల కోసం బీజేపీ మత రాజకీయాలు చేస్తోందని హరీష్‌రావు ధ్వజమెత్తారు. తెలంగాణ పథకాలను కాపీకొట్టిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని కేంద్రంపై మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. మిషన్ భగీరథను, రైతు బంధు లాంటి పథకంను పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో తెచ్చారని విమర్శించారు. దళిత బంధు పథకంను దేశ వ్యాప్తంగా ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. దళితులపై బీజేపీ కపట ప్రేమను ఒలకబోస్తుంది. ఫిబ్రవరి 1న పార్లమెంట్ లో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో దళితబంధు పథకంను ప్రవేశ పెట్టి నిధులు ఇవ్వండన్నారు.. వచ్చే బడ్జెట్ లో దళిత బంధు పథకంకు 25 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామన్నారు. తెలంగాణ దళితుల మీద తెలంగాణ బీజేపీ నాయకులకు ప్రేమ ఉంటే కేంద్రం నుంచి దళిత బంధు పథకంకు నిధులు ఇప్పించండన్నారు. ఇదిలావుంటే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలో అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో దళిత బంధు అమలు చేస్తామని ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు శనివారం ప్రకటిచారు. బ్యాంక్ లింకేజీతో సంబంధం లేకుండా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నియోజకవర్గంలో యూనిట్‌కు 100 మంది లబ్దిదారులను ఎంపిక చేయమని సీఎం కేసీఆర్ అధికారులకు తెలిపారు. లబ్దిదారుడు కోరుకున్న యూనిట్‌నే ఎంపిక చేయాలని సీఎం సూచించారు. దళితబంధు అమలు వేగవంతం చేయాని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. మార్చి నెలతో 100 శాతం గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యేల సలహాతో లబ్దిదారులను ఎంపిక చేయాలని చూచించారు. లబ్దిదారుల జాబితాను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు ఆమెదించాలని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

# బండి సంజయ్‌పై దాడి ఘటన

## లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీ సీరియస్

## తెలంగాణ సీఎస్, డీజీపీ, అధికారులకు సమన్లు జారీ

న్యూఢిల్లీ,జనవరి22: బండి సంజయ్ చేపట్టిన 317 జీవోను రద్దు ఆందోళనలో పోలీసుల అనుచిత వైఖరిపై లోక్ సభ ప్రివిలేజ్ కమిటీ విచారణ చేపట్టింది. బండి సంజయ్ కుమార్‌పై పోలీసుల దాడిని తీవ్రంగా పరిగణించిన ప్రివేలజ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ గుప్తా, డీజీపి మహేందర్ రెడ్డి, కరీంనగర్ సీపీ సత్యానారాయణ సహా బాధ్యులైన ఇతర పోలీసు అధికారులకు సమన్లు జారీ చేసింది. 317 రద్దు కోరుతూ కరీంనగర్‌లో చేసిన ఉద్యోగ దీక్షలో పోలీసులు బండి సంజయ్‌ని అరెస్టు చేసిన సంగతి తెల్సిందే.. దీనిపై బండి సంజయ్ ప్రవిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయడంతో తెలంగాణ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, సంబంధిత పోలీసు అధికారులకు ప్రివిలేజ్ కమిటీ సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 3న ప్రివిలేజ్ కమిటీ ముందు హాజరు కావాలని ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ సునీల్ కుమార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంట్ సభ్యుడి కార్యాలయంపైన, ఎంపీపైన దాడి చేసిన తీరుపై బండి సంజయ్ సమర్పించిన ఆధారాలను, వీడియో క్లిప్పింగులను పరిశీలించిన ప్రివిలేజ్ కమిటీ. ఎంపీ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లి గ్యాస్ కట్టర్లతో, ఇనుప రాడ్లతో గేట్లను ధ్వంసం చేసి బండి సంజయ్‌ను అరెస్టు చేయడంపై ప్రివిలేజ్ కమిటీ సీరియస్ అయింది. బండి సంజయ్ వాదనలు విన్న కొన్ని గంటల్లోనే రాష్ట్ర ప్రభుత్వానికి సమన్లు జారీ చేసింది. రాష్ట్ర హైకోర్టు సైతం తనపై దాడిని, అరెస్టును తీవ్రంగా తప్పుపట్టిన విషయాన్ని ప్రివిలేజ్ కమిటీ దృష్టికి బండి సంజయ్ తీసుకెళ్లారు. తనపై రెండోసారి దాడి జరిగిన విషయాన్ని సైతం ప్రివిలేజ్ కమిటీ ముందు బండి సంజయ్ వివరించారు. తన పై, ఎంపీ కార్యాలయం పై దాడి చేసిన మరికొందరి పోలీస్ అధికారుల పేర్లను ప్రివిలేజ్ కమిటీకి తెలిపిన బండి సంజయ్. సీఎస్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణతో పాటు, హుజూరాబాద్ ఏసీపీ కోట్ల వెంకట్‌రెడ్డి, జమ్మికుంట పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కొమ్మినేని రాంచందర్‌రావు, హుజూరాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వీ.శ్రీనివాస్, కరీంనగర్ సీసీఎస్ ఏసీపీ కె. శ్రీనివాస రావు, కరీంనగర్ ఐ-టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ చలమల్ల నటేష్‌లకు ప్రివిలేజ్ కమిటీ సమన్లు జారీ చేసింది.

## పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లకు పదోన్నతి

మొదటిపేజీ తరువాయి..

1997 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్య, ఎన్.శ్రీధర్, అహ్మద్ నదీమ్, మీర బ్రహ్మయ్య లకు ముఖ్య కార్యదర్శులుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం తరపున చీఫ్ సెక్రెటరీ సోమేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే 2009 బ్యాచ్ కు చెందిన ప్రశాంతి, సర్ఫరాజ్ అహ్మద్, హర్వీందర్ సింగ్, సత్యనారాయణలకు సెలక్షన్ గ్రేడ్ పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా శశాంక,శృతి ఓఝా, సీహెచ్ శివలింగయ్య, వి.వెంకటేశ్వర్లు, హనుమంతరావు, అమోయ్ కుమార్, కె.హైమావతి, ఎం.హరిత లను జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ కు పదోన్నతి కల్పించారు. అనుదీప్ దురిషెట్టి, రిజ్వాన్ బాష, కోయ శ్రీహర్ష, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, ఆదర్శ్ సురభి, తేజస్ నందలా పవార్, హేమంత్ బోర్కండే లను సూపర్ టైం స్కేల్ కు పదోన్నతి కల్పించారు. 12 మంది ఐపీఎస్‌లకు పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నలుగురికి అదనపు డీజీపీలు, ఐదుగురికి ఐజీలుగా పదోన్నతి కల్పించింది. 1997 బ్యాచ్ కు చెందిన నలుగురు ఐపీఎస్‌లకు అడిషనల్ డీజీపీగా పదోన్నతి ఇచ్చింది. విజయ్ కుమార్, నాగిరెడ్డి, డీ.ఎస్. చౌహన్, సంజయ్ కుమార్ జైన్‌లకు అడిషనల్ డీజీపీగా పదోన్నతి ఇచ్చింది. అలాగే 2005 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐపీఎస్‌లకు ఐజీలుగా ప్రమోషన్స్ కల్పించింది. ఐపీఎస్‌లు తరుణ్ జోషి, వి శివకుమార్, వీబీ కమలాసన్ రెడ్డి, ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఆర్ శ్రీనివాస్‌కు పదోన్నతులను ఇచ్చింది. 2008 బ్యాచ్‌కు చెందిన తఫ్సర్ ఇక్బాల్‌కు డీఐజీగా ప్రమోషన్, 2009 బ్యాచ్‌కు చెందిన రేమ రాజేశ్వరి, అంబారి కిషోర్ ఝాలకు సెలెక్షన్స్ గ్రేడ్ ఆఫీసర్స్ కింద ప్రమోషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




కాశ్మీర్‌కు త్వరలో

# రాష్ట్ర హోదా

**త్వరలోనే అక్కడ ఎన్నికలు నిర్వహిస్తాం: అమిత్ షా**

న్యూఢిల్లీ,జనవరి22: జమ్మూ,కశ్మీర్ విభజన పక్రియ ప్రారంభమైందని, త్వరలో అక్కడ ఎన్నికలు జరుగుతాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా గురించి కూడా ఆయన కీలక ప్రకటన చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన వెంటనే జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పిస్తామని లోక్‌సభలో హామీ ఇచ్చానని ఆయన చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ జిల్లా సుపరిపాలన సూచికను విడుదల చేసిన కేంద్ర హోం మంత్రి.. ఈ రోజు ప్రారంభించిన సుపరిపాలన సూచిక జిల్లా వ్యవస్థను మెరుగుపరచడంలో ఫలిత లక్ష్యం, బట్వాడా యంత్రాంగాన్ని రూపొందించడంలో గొప్ప ప్రయోజనాన్ని కలిగిస్తుంది. జమ్మూలో -కాశ్మీర్ ప్రజలు ఇష్టపడతారు. ఇండెక్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, పథకాలు, కార్యక్రమాలను జిల్లా స్థాయిలో పర్యవేక్షించేందుకు వీలవుతుందని అమిత్ షా తెలిపారు.





నిన్న అకాలమరణం చెందిన యాదగిరి సుకుమార్ రావుకు నివాళులు అర్పించి, కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావును పరామర్శించిన కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, ఏదుల్ల రాజశేఖర్, కోటగిరి భూమ గౌడ్, జంగిలి సాగర్, టిఆర్ఎస్ నాయకులు సుధ గోని కృష్ణ కుమార్ గౌడ్, గందే మహేష్, ఎడ్ల అశోక్

## చంద్రబాబు, లోకేష్ కొలుకోవాలని యాదాద్రికి పాదయాత్ర

**జనగామ జనవరి 22 (ప్రజామంటలు):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కరోనా నుండి త్వరగా కోలుకోవాలని కోరుతూ జనగామ నుండి యాదాద్రి వరకు పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర శనివారం ప్రారంభించారు. టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర నాయకులు నర్ర నవీన్, జనగామ నియోజక వర్గ నాయకులు కొణిదల కిషన్ ప్రసాద్, బొట్ల శ్రీకాంత్, సన్ని, నితీష్, లోకేష్,



కడారి ప్రవీణ్, గుగులోతు కనకరాజు, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు సుద్దాల సురేష్, బాలరాజు పాదయాత్రలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రామిని హరీష్ టీడీపీ జెండాను ఊపి పాద యాత్రను ప్రారంభించారు. పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బడిదె మైసయ్య, జిల్లా కార్యదర్శి పరకాల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధికార ప్రతినిధి తాళ్లపల్లి ఏల్లేష్, సిద్దయ్య, గోళ్ల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.



జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం కుందారం గ్రామంలో శనివారం ఇంటింటా జ్వర సర్వే కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు సూచనలు చేస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

## గ్రామ పంచాయితీలకు 4.20 కోట్ల నిధులు మంజూరు

### ఎమ్మెల్యే డా. సంజయ్ హర్షం

**జగిత్యాల జనవరి 22 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి పనుల నిమిత్తం ఇటీవల పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ను కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. గ్రామ పంచాయితీలకు సీసీ రోడ్ల నిమిత్తం 3 కోట్ల 5లక్షలు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందిస్తూ సారంగాపూర్ మండలానికి 55 లక్షలు, బీర్పూర్ మండలానికి 50 లక్షలు, రాయికల్



మునిసిపాలిటీ పరిధిలోని గ్రామాలకు 1.10కోట్లు, జగిత్యాల రూరల్ కు 1.65 కోట్లు, అర్బన్ కు 40 లక్షలు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కోరిన దానికంటే అధిక నిధులిచ్చిన సందర్భంగా మంత్రి దయాకర్ రావుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



జగిత్యాల రూరల్ మండలం చల్ గల్‌లో ఇంటింటి జ్వర సర్వే, వాక్సినేషన్ సరళి పరిశీలించిన జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేశ్. పాల్గొన్న రూరల్ ఇంచార్జ్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్, ఎంపీడీఓ రాజేశ్వరి, ఎంపీఓ రవిబాబు, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి జైపాల్ రెడ్డి, నాయకులు సత్యం, రాజన్న, వైద్య సిబ్బంది

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు అమలు

### ప్రతి నియోజకవర్గంలో 100 మంది లబ్ధిదారుల ఎంపిక : మంత్రి కొప్పుల ఈశ్వర్

**కరీంనగర్ జనవరి 22 (ప్రజామంటలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు పథకం అమలు చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. శనివారం దళిత బంధు పథకం అమలు పై అన్ని జిల్లాల అమలు చేస్తామని అన్నారు. ఆయా నియోజక వర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు సమావేశాలు పెట్టుకొని ఫిబ్రవరి 5వ తేదీ లోగా అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి అందించాలని సూచిం చారు. మార్చి నెల 7వ తేదీలోగా ఎంపిక చేసిన లబ్ధి దారులకు యూని





కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి కొప్పుల ఈశ్వర్ కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి రాహుల్ బొజ్జా పాల్గొనగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... దళితుల అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన దళిత బంధు పథకం సత్ఫలితాలతో దళితులు అభివృద్ధి బాటలో పయనిస్తున్నారు అని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయుటకు నిర్ణయించారనీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 118 నియోజక వర్గాల్లో మొదటిదశలో నియోజకవర్గానికి 100 మంది చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేసి దళిత బంధు పథకం ట్లను గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ మాట్లాడుతూ.... దళిత బంధు పథకం ద్వారా లబ్ధిదారులకు రూ. 10 లక్షలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, ఇందులో నుండి రూ. 10వేలు లబ్ధిదారులకు రక్షణ నిధి గా ఉంటుందని అన్నారు. దళిత బంధు పథకం అమలుకు ఈరోజు రూ.100 కోట్లు విడుదలయ్యాయనీ, మరో రెండు మూడు రోజుల్లో రూ. 12 వందల కోట్లు విడుదల చేసి అన్ని జిల్లాల కలెక్టర్ల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత బందు లబ్ధిదారులను ఎంపిక చేసే అధికారులు, ప్రత్యేక అధికారులకు ముందుగానే స్పష్టమైన సూచనలు ఇవ్వాలని కలెక్టర్లను కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణ, సీఎంఓ కార్యదర్శి రాహుల్ బొజ్జా, కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## కరోనా మానసిక సమస్యలపై పిల్లలకు హెల్ప్‌లైన్

### సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం

**కరీంనగర్ జనవరి 22 (ప్రజామంటలు):** కరోనా కారణంగా పిల్లలలో చదువులతో పాటు మానసిక ఎదుగుదలలో కూడా తీవ్ర ప్రభావం ఏర్పడిందని పిల్లలలో నైపుణ్యాలను పుస్తకాలు, పరీక్షలతో పొల్చకూడదని, కరోనా మహమ్మారి కారణంగా దీర్ఘకాలంగా ఇంటికే పరిమితమైన పిల్లలు చదువులు, శారీరక శ్రమను కలిగించే ఆటలకు దూరమై ఇప్పుడు మానసిక ఒత్తిడి, ఆందోళన, ప్రవర్తనా సమస్యలతో బాధ పడుతున్నారని,స్మార్ట్ ఫోన్, కంప్యూటర్లు ఎక్కువగా వాడుతున్న పిల్లలలో స్ట్రెస్ లక్షణాలు పెరుగుతున్నాయని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం అన్నారు. తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో కరోనా సెలవులలో పిల్లలలో ఏర్పడిన మానసిక రుగ్మతలను నివారించేందుకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఆన్ లైన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ఏ. కరీం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... కరోనా సమయంలో పిల్లలలో చదువుల పట్ల ఏర్పడిన మానసిక అస్థిరతను తొలగించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలలో ఏర్పడిన అసాధారణ పరిస్థితులను సానుకూల దృక్పథంతో ఎదురించాలని, బాల్యదశ నిర్వీర్యం కాకుండ జాగ్రత పడాలని అన్నారు. జిల్లాలో కరోనా మానసిక సమస్యలపై పిల్లల కోసం ఉచిత సైకలాజికల్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసారు. పిల్లల మానసిక



సంరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రతలు, సలహాలు సూచనలకు హెల్ప్ లైన్ నెంబర్ 9440488571పై సంప్రదించాలని, పిల్లలో ఏర్పడిన మానసిక లోపాలను సునిశితంగా గుర్తించేందుకు ఈ సైకలాజికల్ హెల్ప్ లైన్ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులోఉంటుంది. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సైకాలజిస్ట్ డాక్టర్ కరీం తెలిపారు.

## కలెక్టర్ కార్యాలయాల ఛాంబర్లో ప్రధాని ఫోటో ఎందుకు పెట్టడం లేదు?

### - బేతి మహేందర్ రెడ్డి

**కరీంనగర్ జనవరి 22 (ప్రజామంటలు):** తెలంగాణలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ప్రధాని పేరు, అలాగే కలెక్టర్ల ఛాంబర్లలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను పెట్టకుండా సీఎం కేసీఆర్ పేరు, ఫోటో మాత్రమే పెట్టిన కలెక్టర్ల తీరు చూస్తుంటే వారు ఐ.ఏ.ఎస్‌లు అని మరిచిపోయి, టిఆర్ఎస్ పార్టీ నాయకుల్ల వ్యవహరిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ఘాటుగా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలోని పట్టణాలకు, మండలాలకు, గ్రామాలకు వేల కోట్ల నిధులు నిత్యం కేటాయిస్తుంటే, ఇవి కేంద్ర నిధులని కలెక్టర్లకు, మిగతా సంబంధిత శాఖల అధికారులకు తెలిసిన, సీఎం కేసీఆర్ ఆదేశాలను మాత్రమే పాటిస్తూ వాటి పై ప్రధాని మోదీ పేరు, ఫోటోను పెట్టకుండా కేసీఆర్ పేరు, ఫోటోను మాత్రమే పెట్టి కేంద్ర నిధులను తమ నిధులుగా తెరాస ప్రభుత్వం చూపెడుతూ జిల్లా కలెక్టర్ల ద్వారా పెత్తనం సాగిస్తున్నారని బేతి మహేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం (ఈ.జి.ఎస్) నిధులతో రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, వైకుంటదామల నిర్మాణం, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, పంట కల్లాల తదితర



నిర్మాణంలో కేంద్రం ఇచ్చే ఉపాధి హామీ నిధులతో చేపడుతుంటే కనీసం అవి కేంద్ర నిధులని గ్రామాల్లో అధికారులు అక్కడి ప్రజలకు చెప్పకపోవడం, అవన్నీ తెరాస ప్రభుత్వ సొంత నిధులని సీఎం కేసీఆర్ ఖాతాలో వేస్తూ, సొమ్ము కేంద్ర ప్రభుత్వా నిదైతే సోకు రాష్ట్ర ప్రభుత్వానిదిగా చూపెడుతున్నారని బేతి మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ ఆర్థిక సంఘ నిధుల పనులకు, ఉపాధి హామీ నిధుల పనులకు ప్రధాని మోదీ పేరు, సంబంధిత కేంద్ర మంత్రి పేరు పెట్టకుంటే ఆ పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో కేంద్ర ప్రభుత్వానికి కలెక్టర్ల పై సంబంధిత అధికారులపై కేంద్రం చర్యలు చేపట్టే విధంగా ఫిర్యాదు చేస్తానని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

## ఇంటింటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి

**చిగురుమామిడి జనవరి 22 (ప్రజామంటలు):** పేదప్రజలకు అండగా తెరాస ప్రభుత్వం ఉంటుందని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం అర్హులైన 8 గ్రామాల్లోని పదిమందికి ముఖ్యమంత్రి సహాయనిధి



చెక్కులను లబ్ధిదారుల ఇళ్ళవద్దకే వెళ్లి అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదప్రజల పక్షాన నిలుస్తూ కరోనా సమయంలో వారికి ఇబ్బందులు కలుగకుండా లబ్ధిదారులకు ఇళ్ల వద్దకే వెళ్లి చెక్కులు పంపిణీ చేయాలనే ఆలోచన సరైందన్నారు. ఇందులో ముల్కనూర్ గ్రామానికి చెందిన రమేష్ 48000, గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొమురయ్య 40000,స్వామికి 50000, ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన శంకరవ్వకు 52,000, బొమ్మనపల్లి గ్రామానికి చెందిన వేణుగోపాల్ 16000 నవాబుపేట గ్రామానికి చెందిన ఆశయ్య 28000, సుందరగిరి గ్రామానికి చెందిన రాజశేఖర్కు 18500, శ్రావ్య 43000, రామంచ గ్రామానికి చెందిన భూమయ్యకు 48000, హరిత కు 60 వేల రూపాయలు, మొత్తం 4లక్షల35వేల రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య, సింగిల్విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ముప్పిడి వెంకట నరసింహారెడ్డి, సన్నీల వెంకటేశం, బోయిని శ్రీనివాస్,సుద్దాల ప్రవీణ్, కానుగంటి భూమారెడ్డి, అన్నడి మల్లికార్జున రెడ్డి ,తెరాసా గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, గీట్ల తిరుపతిరెడ్డి, నారాయణ, కలవల సంపత్ రెడ్డి, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, పిల్లి వేణు, మంకు స్వప్న శ్రీనివాస్, కత్తుల రమేష్ యాదవ్, మిట్టపల్లి మల్లేశం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ వాడకంపై పేరడీలు...

సెల్లే పన్నీరు చలుతుందా మన అందరి బతుకుల ఇల్లే బందీయై పోతుందా అది చూసిన గడియల
కూసుని కూసుని తిమ్మిరు లొచ్చెను
చూసి చూసి రెండు కండ్లు నొచ్చెను
పెద్ద మెదడికా మొద్దుబారినది
సక్కని సేతుల సడుగులిరిగినవి
చూపుడు వేళ్ళకు తీపులెక్కువాయే ఈ సెల్లులతోనీ
శ్రమసౌందర్యం చెదలు పట్టి పాయే ఆ పల్లెల్లోనా ॥ సెల్లే ॥
నడుములన్ని గూనంటిపోయినవి
మెడలు వంకరా టింకరయ్యినవి
సృజనాత్మకతా ఎండిపోయినది
భావుకతా సుత బావురుమన్నది
లాపు టాపు చాల సేపు నడుస్తుందో తెలిసీన దొరలది
బాపూ బక్క జీవుల డొక్క లెండి పాయే ఈ దేశంలోన ॥ సెల్లే ॥



కడుపు నిండ మాట్లాడిన మాటలు
కరువైపోయెను బరువైపోయెను
ఎవరికి వారే యమునా తీరే
సెల్లులతో దిల్ చెరువైపోయెను
గోటీలాడిన చేతుల తోటీ గోరాతిగోరంగా
తల్లీ సెల్లులు పట్టే చేటుకాలమొచ్చే పల్లెలగూడా ॥ సెల్లే ॥

పుస్తకాలనే పఠనాసక్తితొ
పట్టిన చేతులు పుచ్చిపోయెరా
మస్తకాలలో సాంకేతికత
మరుగుమందులా రెచ్చిపోయెరా
ఆర్టీజ్ లాంగ్ లైఫీజ్ షార్టూ ఏనాడో చెప్పిరి
సెల్లులు నిల్లా తెలుసుకోర బిడ్డా ఈ నానుడి గొప్పది ॥ సెల్లే ॥

కీళ్ల నొప్పులూ ఎక్కువైతయీ
కాళ్ళు రిల్లలూ పట్టిపోతయీ
సాఫ్ట్ వేరులూ చదివిన పిల్లలు
అయ్యో పట్నం పోయిర ఏమి ఖర్మలూ
హాయిగ అరుగుల మీదా కూసోనీ ఆడీన ఆటలు
నయ్నా మల్లెపుడైనా చూస్తామో లేదో ఆ మంచొద్దులు
రాముని భుజాన విల్లు మాయమూ
బాణం పోయెను సెల్లు నిలిచెను
కృష్ణుని చేతిలొ వెన్న గాయబూ
ఫ్లూటు పోయెను స్మార్టు కుదిరెను
సెల్లు సిలువకూ క్రీస్తులమయ్యామా అతి కిరాతకంగా
టెక్నాలజీ దోస్తులమయ్యామా అకటా దయనీయంగా ॥ సెల్లే ॥

ప్రైవేటైజేషన్ వేట లోపటా
వేటు పడినదీ ప్రై ఐ పోతిమి
గ్లోబలైజేషన్ లిబరలైజేషన్ల
బలై పోతిమి ఆహుతి ఐతిమి
స్థానిక సంస్కృతి స్థానిక భాషలతో పోరాట పటిమతో
వ్యాపార సంస్కృతిని పాతర వేద్దామూ ఓ తంద్రుల్లార

సద్వినియోగం చేస్తే సెల్లూ
తల్లి వంటిదీ చెల్లి వంటిదీ
దుర్వినియోగ పరిస్తే బాబూ
నిను దున్నిపోతదీ దునుమాడుతదీ
వస్తుసంస్కృతికి బానిస కావొద్దూ మనిషేనాటికి
మానవమూల్యాల్ మణి మాణిక్యాలూ ఈ నరజాతికి ॥ సెల్లే ॥

**- నలిమెల భాస్కర్**
**జాతీయ సాహితీ పురస్కార గ్రహీత**



## యువ జవాను కుటుంబాన్ని పరామర్శించిన బీసీ సంఘం నాయకులు

**శంకరాపట్నం జనవరి 22 (ప్రజామంటలు):** శంకరపట్నం మండలం, కరీంపేట గ్రామ యువ ఆర్మీ జవన్ వనపర్తి అజయ్ ఇటీవల అనారోగ్య కారణంగా మరణించాడు. వారి కుటుంబ సభ్యులను బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ఇంఛార్జి జక్కని సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ యంపిటిసి గోపి మల్లేశం, బీసీ మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం భాగ్యలక్ష్మి, మండల అధ్యక్షురాలు యండి సల్మా, బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు బొంగోని శ్రావణ్ గౌడ్, మండల కార్యదర్శి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే. వీధుల వెంట హైపో క్లోరైడ్ పిచికారి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్. పాల్గొన్న వైద్య సిబ్బంది



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని అమ్మక్కపేట, ఇబ్రహీంపట్నం, కోజన్ కొత్తూరు, కేశపూర్, ఎద్దండి గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటికి జ్వరం సర్వే ను, మరియు వాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన తహశీల్దార్ రమేష్. పాల్గొన్న ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, విఆర్ఓ, విఆర్ఏలు

# జాతరలకు, యాగలకు లేని కరోనా విద్యార్థులకేనా ?

కరోనా మూడవ దశలో ఒమిక్రాన్ పేర పిల్లలను భయభ్రాంతులలో గురిచేస్తున్నారు. దేశంలోదేనికి లేని నిర్బంధాలు పిల్లల చదువులకే వచ్చాయి. గత రెండేళ్లుగా విద్యాసంస్థలు, ముఖ్యంగా పాఠశాలాలూ,అనులోనివిద్యార్థులకు తీరని నష్టం జరుగుతుంది. మరో వైపు గ్రామీణ ప్రాంతాలలోని చిన్న చిన్న విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారు. ఇప్పుడిప్పుడే చదువులకు దగ్గరవుతున్న విద్యార్థులను సెలవులతో ప్రభుత్వం ప్రత్యక్ష తరగతు లకు దూరం చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రైవేట్ విద్యాసంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఫిబ్రవరిలో ఒమిక్రాన్ మరింత తీవ్రంగా ఉంటుందని అంటున్నారు ఫిబ్రవరి నెలలో మంచిరోజులున్నాయని, పెళ్లిలకు ముహూర్తాలు పెట్టుకొంటారు. అలాగే సమ్మక్క సారక్క జాతర కూడా ప్రారంభం అవుతుంది. అలాగే, సాంప్రదాయవాదులు యాగాలు, యజ్ఞాలు మొదలుపెడుతున్నారు. మరి వీరందరికి కూడా కారోనా పేర ఇలాగే నియంతృస్తారా అని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

బదిలీలతో ఉపాధ్యాయుల్లో నెలకొన్న ఆందోళనలు పెరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం విద్యాసంస్థలకు షెడ్యూల్‌కంటే ముందే సంక్రాంతి సెలవులు ప్రకటించిందని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. సంక్రాంతి తరువాత కరోనాతో సెలవులు పొడిగించడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మార్కెట్‌లు, షాపింగ్‌మాల్స్, థియేటర్లు, పెళ్లిల్లు, ఫంక్షన్‌లు, బార్లు, రెస్టారెంట్‌లు ఇలా అనేకచోట్ల జనాలు గుం పులు గుంపులుగా తిరుగుతున్నా రాని కరోనా కేవలం విద్యాసంస్థలలో కరోనా వ్యాప్తి పేరుతో విద్యాసంస్థల సెలవులు పొడిగించడం ఏమిటని తల్లిదండ్రులు, ప్రైవేట్ విద్యాసంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

దాదాపు ఏడాదిన్నర సుదీర్ఘ విరామం తర్వాత గత సెప్టెంబరు 1న ప్రభు త్వం ప్రత్యక్ష తరగతుల నిర్వహణకు అనుమతి ఇచ్చింది. సెప్టెంబరులో ప్రత్యక్ష తరగతులు ప్రారరంభం అయిన విద్యార్థులు కరోనా ప్రభావం భయం వల్ల మెల్లిమెల్లిగా పాఠశాలలకు వచ్చారు. అక్టోబరు, నవంబరు లో మొత్తం రెండునెలల పాటు ప్రత్యక్ష తరగతులు సవ్యంగానే సాగాయి. సెప్టెంబరులో ప్రత్యక్ష తరగతులు ప్రారంభం కాగా అక్టోబరులో దసరా సెలవులు తర్వాత నవంబరు వరకు ప్రత్యక్ష తరగతులు అంతంత మాత్రంగానే కొనసాగాయి.

డిసెంబరు నెల పూర్తిగా ఉపాధ్యాయుల జోనల్ కేటాయింపులకే పరిమితం అయింది. దీంతో దాదాపు రెండునెలలుగా ప్రత్యక్ష విద్యాబోధన జరగలేదు. సంక్రాంతి సెలవుల అనంతరం విద్యార్థులు పూర్తిగా చదువుపై దృష్టిపెట్టే అవకాశాలు ఉండగా ప్రభుత్వం ప్రకటించిన సెలవులతో విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ ప్రభుత్వాన్ని కూడా తప్పు పట్టడానికి లేదు. తెలంగాణలో సెలవులు ప్రకటించగా..ఎపిలో మాత్రం స్కూళ్లు కొనసాగిస్తున్నారు. అక్కడేమో సెలవులు ఇవ్వాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. స్కూల్లకు పంపాలన్నా తల్లిదండ్రులు ఆందోళనలోనే ఉన్నారు. ఇదే క్రమంలో స్కూళ్లకు వెళుతున్న విద్యార్థులు, టీచర్లు కరోనా బారిన పడుతున్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కరోనా కట్టడి కావడం లేదు. మాస్కులకు, భౌతికి దూరానికి కూడా అది లొంగడం లేదని తాజా కేసులను బట్టి అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ప్రభుత్వం ఆన్‌లైన్ తరగతులపై తుదినిర్ణయం



తీసుకోకపోవడంతో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. ఈ క్రమంలో సవ్యంగా చదువులు సాగేనా అన్న ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొంది. మార్చిలో కరోనా తీవ్ర ప్రభావంగా ఉంటుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో స్కూళ్లో కొనసగాడం కష్టంగానే భావించాలి.

మొత్తంగా అటకెక్కిన చదువులు, ఆటలతో విద్యార్థులు మానసికంగా ఎదుగుదలలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆన్‌లైన్ చదువులను తల్లిదంద్రలుఉ కూడా వ్యతిరేకిస్తున్నారు. ఇలా కరోనా వైరస్ కారణంగా చదువులు ఆగమైపోతున్నాయి. పాఠశాలల మూతతో విద్యార్థులు చదువులకు దూరమవుతు న్నారు. రెండేళ్లుగా కరోనా వైరస్ విజృంభించడంతో ఆశించిన స్థాయిలో తరగతుల నిర్వహణ జరగడం లేదు. సుమారు ఏడాదిన్నర విరామం తర్వాత 2021 సెప్టెంబరులో విద్యాసంస్థలు ప్రారంభంకాగా మూడు నెలలైనా చదువులు సరిగా సాగకపోగా తిరిగి కరోనా మూడో వేవ్ ప్రభావంతో మళ్లీ విద్యాసంస్థలు మూత పడ్డాయి. ప్రత్యక్ష తరగతులు సవ్యంగా సాగుతూ విద్యార్థులు గాడిలో పడుతున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం కరోనా ప్రభావం పేరుతో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది. ఎపిలో వ్యతిరేకత వచ్చినా స్కూళ్లు కొనసాగించడం ద్వారా విద్యార్థుల్లో భరోసా కల్పించారు. ఇతర తరగతుల విద్యార్థుల సంగతి ఎలా ఉన్నా పదో తరగతి విద్యార్థుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

కరోనా ప్రభావంతో ఈ విద్యాసంవ త్సరం ఆలస్యంగా ప్రారంభమైంది. సెప్టెంబరులో తరగతులు ప్రారంభంకాగా డిసెంబరు వరకు కొంతమేర సిలబస్ పూర్తయింది. జనవరి నుంచి అయినా సవ్యంగా తరగతులు జరిగితే పూర్తి సిలబస్ పూర్తయ్యే అవకాశం ఉండేది. వరుస సెలవులతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇంటర్ విద్యార్థుల పరిస్థితి కూడా దాదాపు అదేవిధంగా ఉంది. ఆన్‌లైన్ పాఠాలు అంతంత మాత్రంగానే ఉండడంతో పాఠాలు అర్థం కాగా ఇటీవల నిర్వహించిన ఇంటర్ ఫలితాల్లో ఎలాంటి ఫలితాలు వచ్చాయో చూసాం. వ్యవసాయ పనులతో నిత్యం బిజీగా ఉండే గ్రామీణ ప్రాంతాల తల్లిదండ్రులు తమ పిల్లలు పూర్తిగా చదువుకు దూరమవుతుండడంతో వారు ఆందోళన చెందుతున్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు కొన్ని అసైన్‌మెంట్‌లు ఇస్తున్నా, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మాత్రం చదువులు పూర్తిగా విద్యార్థులకు దూరం అవుతున్నాయి. పట్టణ ప్రాంతాలలో తల్లిదండులు విద్యార్థులకు ట్యూషన్, ఇతర మాధ్యమాల ద్వారా చదువులవైపు దృష్టిపెట్టేలా చూస్తున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మాత్రం పూర్తిగా చదువులకు దూరమవుతున్నారు. గ్రామాల్లో సరిగా కరెంటు లేక, స్మార్ట్‌ఫోన్ సౌకర్యం లేక గత విద్యాసంవత్సరం పూర్తిగా విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. మళ్లీ ఆన్‌లైన్ తరగతులంటే పేదవారికి ఇబ్బందులు కలిగించే అంశమే కావడంతో ప్రత్యక్ష తరగతులే ఉంటే బాగుంటుందని వారు కోరుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న అనేక మంది కరోనా వల్ల ఉద్యోగాలు కోల్పోయారు.

సెలవులతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది. దీనిని నివారించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపైనా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రత్యక్ష తరగతులు లేని సమయంలో కూడా ముక్కుపిండి వసూలు చేయడం ఏమాత్రం క్షంతవ్యం కాదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# మూర్ఖులు

కనకమ్మ, కనకయ్య దంపతులు అస్తమానం పోట్లాడుకునేవారు. వారికి ఒకరంటే ఒకరికి పడేది కాదు .ఎవరు ఎన్ని రకాలు నచ్చచెప్పినా వారి పోట్లాట ఆగేది కాదు.

ఒకసారి ఆ దంపతులిద్దరికీ పాయసం త్రాగాలని కోరిక పుట్టింది. పాయసం కొరకు వారు ఇద్దరూ ఒకటయ్యారు .కనకయ్య బజారు నుండి సామానును తీసుకొని వస్తే ,కనకమ్మ పాయసం కమ్మగా వండింది. దాని ఘుమఘుమలకు ఇద్దరికీ ముక్కుపుటాలు అదిరాయి. కానీ అప్పుడే "నేను ముందు త్రాగుతాను అంటే నేను ముందు త్రాగుతాను" అని మళ్ళీ పోట్లాట మొదలైంది .చివరికి ఆ పోట్లాట చిలికి చిలికి గాలివానగా మారి ఇద్దరూ పంతానికి పోయి ఎవరూ పాయసం ముట్ట వద్దని భీష్మించుకు కూర్చున్నారు.

క్రమంగా రాత్రి అయింది. వారింటికి అర్ధరాత్రి ప్రవేశించిన ఒక దొంగ వీరిద్దరూ పోట్లాడుకున్నారన్న సంగతిని పసిగట్టాడు. వీరు మూరు?లని కూడా తెలుసుకున్నాడు..వెంటనే ప్రక్క గదిలో ఉన్న కనకమ్మ పై సానుభూతిని చూపెట్టాడు. అందుకు ఆమె సంతోషించి తన భర్త కనకయ్య చేతి



గడియారం గోడకు తగిలించి ఉందని దాన్ని తీసుకుని వెళ్ళమని అతనికి చెప్పింది. అది తీసుకొన్న దొంగ కనకయ్య వద్దకు వెళ్లి నీ చేతి గడియారాన్ని నీ భార్య తీసుకొని వెళ్ళ మన్నదని,నిన్ను తిట్టిందని చెప్పాడు.

వెంటనే కనకయ్య మరింత కోపంతో ఆమెను తిట్టి ఆమె బంగారు నగలు పెట్టెలో ఉన్నాయని పట్టుకొని వెళ్ళమన్నాడు. దొంగ అవి తీసుకుని మళ్ళీ కనకమ్మ వద్దకు వెళ్లి నీ నగలు తీసుకోమని కనకయ్య తనకు చెప్పాడని చెప్పాడు. అందుకు కోపించిన కనకమ్మ అతని వెండి గొలుసు మరొక పెట్టె లో ఉందని చెప్పింది. వాడు అదీ తీసుకున్నాడు. ఈ విధంగా వారికి సంబంధించిన అన్ని వస్తువులు దొంగ మూట గట్టుకొని పోతూ వారితో తనకు ఆకలి అవుతుందని చెప్పాడు. వారు ఇంట్లో చేసిన పాయసం మాత్రం ముట్టవద్దని కోరారు .కానీ దొంగ ఊరుకోకుండా పాయసం కూడా త్రాగేసి వెళ్ళిపోయాడు.

దొంగ అన్ని వస్తువులు ఎత్తుకొని పోతున్నా ఒకరిపై ఒకరు కోపంతో ఎదుటివారికి తగిన శాస్తి జరిగిందని మనసులో సంతోషపడి మౌనంగానే ఉన్నారు. కానీ దొంగ పాయసం త్రాగినందుకు మాత్రం బాధపడ్డారు .తెల్లవారింది. చుట్టుపక్కల వారు వచ్చి జరిగిన సంగతి తెలుసుకొని వారి మూర?త్వానికి ఇద్దరిని చీవాట్లు పెట్టారు. వారి సొమ్మే పోయిందన్న ఇంగిత జ్ఞానం లేనందుకు వారిని గట్టిగా మందలించారు.

వెంటనే కనకయ్య ఏడవడం ప్రారంభించాడు. ఆ తర్వాత కనకమ్మ కూడా ఏడవడం ప్రారంభించింది. ఇరుగు పొరుగు వారు అది చూసి "పోనీ !ఇప్పటికైనా మీరు పశ్చాత్తాపపడుతున్నారు. అంతే చాలు "అని అన్నారు. అప్పుడు కనకయ్య" అది కాదండీ! నా వస్తువులు పోయినా ఫర్వాలేదు. కానీ నాకు ప్రియమైన నా గడియారం పోయిందని నా బాధ "అని అన్నాడు. వెంటనే కనకమ్మ తను కూడా "అవునండీ! ఇంట్లో ఏ వస్తువులు పోయినా నాకేం బాధ లేదు. కానీ నాకు ఇష్టమైన నా పట్టు చీర పోయిందండీ. అదే నాకు బాధ కలిగిస్తున్నది .మళ్లీ అలాంటి పట్టు చీర నాకు దొరకనే దొరకదు" అని అంది. ఆ మాటలు విన్న ఇరుగుపొరుగువారు "మీకు ఇంకా బుద్ధి రాలేదు. ఎంతో విలువైన వస్తువులను పోగొట్టుకొని మీరు కేవలం ఆ చిన్న వస్తువుల గురించి ఏడవడం మీ మూర?త్వాన్ని తెలియజేస్తున్నది" అని అన్నారు .

ఈ లోపుగా అప్పుడే అక్కడికి వచ్చిన కనకయ్య, కనకమ్మ తల్లిదండ్రులు జరిగిన విషయం తెలుసుకొని "ఛీ !మీరు ఎంత మూర్ఖులు. పోట్లాటలు మంచివి కావని, అందువల్ల మనమే నష్ట పోతామని మేము గతంలోనే చెప్పాము. అయినా మా మాటను మీరు లెక్కచేయలేదు. ఎవరి సొమ్మో పోయినట్లు మీరు ప్రవర్తిస్తున్నారు. మీ పోట్లాటల వల్ల దొంగకే లాభం జరిగింది .వాడు మంచిగా తెలివితో మీ పోట్లాటను సొమ్ము చేసుకున్నాడు.ఇక మిమ్మల్ని మార్చడం ఎవరితరం కాదు" అని అన్నారు.అందరూ వారిదే తప్పని,వారిని దూషించి వెళ్లి పోయారు.అందుకే కోపాన్ని మనం అదుపులో పెట్టుకోవాలి.లేకుంటే అది మనకే నష్టమని గ్రహించాలి.


సంగనభట్ల చిన్న రామ కిష్టయ్య, ధర్మపురి.
9908554535.

# సంగీత సామ్రాజ్య రారాజు త్యాగరాజు

## పుష్య బహుళ పంచమి త్యాగయ్య వర్ధంతి

త్యాగరాజ స్వామి పరమపదించిన దినమైన, పుష్య కృష్ణ పక్ష పంచమి నాడు, శ్రీ త్యాగరాజ ఆరాధ నోత్సవాలు కార్యక్రమాలు ఏటా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. అసంఖ్యాక కీర్తనలకు ప్రాణం పోసి, కర్ణాటక సంగీతంలోని నియమా లను సోదాహరణంగా నిరూపించి, కర్ణాటక సంగీతానికి మూల స్తంభమై, త్రైమూర్త్య వాగ్గేయ కారులలో ఒకరై, నాదోపాసన ద్వారా, భగవంతుని తెలుసుకో వచ్చునని నిరూపించి, ఆరాధ నీయులు అయినారు త్యాగయ్య, త్యాగబ్రహ్మగా వినుతికెక్కిన వాగ్గేయ కారుడు కాకర్ల త్యాగరాజు. త్యాగయ్య కీర్తనలు, శ్రీరామునిపై ఆయనకుగల విశేష భక్తిని, వేదాల పై, ఉపనిష త్తులపై ఆయన కున్న జ్ఞానాన్ని తెలియ పరుస్తాయి. ఉప నయనం తరువాత తండ్రి బోధ నలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అలవర్చిన భక్తి సంగీతాలు బాల్యం లోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామిలో మూర్తీభవించాయి.

నేటి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా కంభం మండలం కాకర్ల గ్రామంలో, 1767 లో మే 4న, తెలుగు వైదిక కుటుంబీకులైన కాకర్ల రామబ్రహ్మం, సీతమ్మ పుణ్య దంపతులకు త్యాగరాజు మూడవ సంతానంగా జన్మించారు. ఆయన జన్మనామం కాకర్ల త్యాగ బ్రహ్మం. ములకనాడు తెలుగు బ్రాహ్మణులు. త్రిలింగ వైదీ కులు. అయన పూర్వీకులు ప్రస్తుత ప్రకాశం జిల్లా కంభం మండలంలో కాకర్ల అను గ్రామం నుండి తమిళ దేశానికి వలస వెళ్లారు. తండ్రి తంజావూరు ప్రభువు శరభోజి వద్ద ఉండే వారు. తాత గిరిరాజ కవి. త్యాగ బ్రహ్మం విద్యకోసం, తిరువా రూర్ నుండి తిరువయ్యూరు వెళ్లా రు. అక్కడ సంస్కృతం, వేద వేదాం గములు ఆమూలాగ్రంగా పఠించి , శొంఠి వెంకట రమణయ్య వద్ద, భక్తి శ్రద్ధలతో సంగీతంలో ప్రావీణ్యం సంపాదించు కున్నారు. తండ్రి పిన్న వయసు నందే స్వర్గ ప్రాప్తి నొందగా, అన్నదమ్ముల మధ్య భాగ పరిష్కా రంలో, తమ వంతు వచ్చిన, శ్రీరామ లక్ష్మణ కుల విగ్రహాలను



పూజిస్తూ, ,"ఉంఛ" వృత్తి స్వీక రించి, ఇష్ట దైవమైన శ్రీ రామునిపై కృతుల రచనలో అధికభాగం గడిపారు. త్యాగయ్య 96 కోట్ల శ్రీరామ నామ జపం ఆచరించి భగ వద్దర్శనం, ఆశీర్వచనం పొందారని చెబుతారు. 18 ఏళ్ల వయసులో, పార్వతి అనే యువతిని వివాహ మాడారు. పార్వతి చిరు ప్రాయ మరణంతో, ఆమె సోదరి కమలను పరిణయ మాడారు. సీతా లక్ష్మి అనే కూతురు కలిగింది,

ఆమె ద్వారా మనమడు కూడా కలిగాడు. కానీ, మనమడు చిన్నతనం లోనే మృతి చెందడంతో, ఆయనకు వారసులు లేకుండా పోయారు. శొంఠి వెంకట రమణయ్య శిష్య రికంలో 13వ ఏటనే "నమో నమో రాఘవా" అనే కీర్తనను "దేశిక తోడి రాగం"లో స్వరపరిచారు. త్యాగ రాజు మంచి వైణికులు కూడా. గురువుగారి గృహములో చేసిన కచేరీలో, త్యాగరాజ పంచరత్న కృతులలో ఐదవది అయిన, "ఎందరో మహానుభావులు" కీర్తన స్వరపరచి గానం చేశారు. త్యాగ య్య గొప్పతనాన్ని గుర్తించిన గురువు, తంజావూరు రాజుకు చెప్పగా, ఆ రాజు ధన, కనక, వస్తు, వాహనాలతో సభకు ఆహ్వానిం చాడు. కానీ తనకు "నిధి కన్నా రాముని సన్నిధి సేవే సుఖమ"ని భావించి, త్యాగయ్య అన్నింటిని తిరస్కరించారు. సంగీతంలో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించడం కన్నా, భగవదారాధనకు ఒక సాధనంగానే చూశారాయన. తంజావూరు రాజు కానుకల తిరస్కార ఫలితంగా, సోదరుడు జపేశుడు, త్యాగయ్యచే నిత్య పూజలందుకునే, శ్రీరామ పట్టాభిషేకం విగ్రహాలను, కావేరీ నదిలో విసిరి



వేయగా, శ్రీరామ వియోగాన్ని భరించలేక... దక్షిణ దేశ యాత్రలు చేసి, ఎన్నో ఆలయా లు, తీర్థ క్షేత్రాలను దర్శించారు. ఈ క్రమంలో అత్యద్భుత కీర్తనలను రచించారు.

"రామేతి మధురం వాచం" అన్నట్లు 96 కోట్ల సార్లు రామ నామాన్ని జపించి, స్వీయానుభవ భావనలే కృతి రూపంలో మలచి గాంధర్వ గాన మధురానుభూతిగా లోకానికి అందించారు. భూలోక నారదుడైన త్యాగరాజ స్వామికి, దేవ ఋషి అయిన "నారదుడే" స్వయంగా సంగీతంలోని రహస్యాలను చెప్పి, "స్వరార్ణవము" ఇచ్చినట్లు, ఆ సందర్భం లోనే "సాధించెనే మనసా" అనే పంచ రత్న మాలిక లోని మూడవ కృతి చేసినట్లు ప్రాచుర్యంలో ఉన్నది. నారద అను గ్రహ ఫలితంగానే అనేక విషయాలు గ్రహించి, 24వేల రచనలు, 800 కీర్తనలు గావించాడు. మంత్రోప దేశం తో "స్వర్ణార్ణవం, నారదీయం" అనే రెండు సంగీత రహస్యార్థ శాస్త్ర గ్రంథ రచనలు గావించారు. త్యాగయ్య కృతులను ప్రాపంచికం, తాత్త్వికం, కీర్తనం, నిత్యానుష్టానం, అని నాలుగు విధాలుగా గుర్తిం చారు. చాలావరకు తెలుగులో రచనలు చేసినా, అవి తెలుగు నాట కన్నా, తమిళ నాట ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. జగదానంద కారకా అనే కీర్తన శ్రీరాముని 109 నామాలను ఉటంకిస్తుంది. "జగదానంద కారకా (నాట), దుడుకు గల (గౌళ), సాధించినే (అరభి), ఎందరో మహాను భావులు (శ్రీ), కన కన రుచిరా (వరాళీ,)", అనేవి పంచ రత్న మాలికగా, "త్యాగరాజ ఆరాధనోత్సవాలలో" ప్రారంభం కీర్తనలుగా గానం చేయ బడతాయి.

త్యాగరాజ స్వామి పరమపదించిన దినమైన, పుష్య కృష్ణ పక్ష పంచమి నాడు, శ్రీ త్యాగరాజ ఆరాధ నోత్సవాలు కార్యక్రమాలు నిర్వహి స్తారు. ప్రధానంగా తమిళ నాడు లోని తంజావూరు జిల్లా తిరువ య్యూరు లోని, త్యాగయ్య సమాధి ప్రాంగణాన, ఉత్సవాలు ఏటా జరుగుతాయి. త్యాగయ్య 1847 జనవరి 6న తన 79వ ఏట మరణించగా, ఆయన మరణానికి ముందు సన్యాసిగా మారగా, ఆయన భౌతిక కాయాన్ని కావేరీ తీరాన ఖననం చేసి, అక్కడ స్మారక చిహ్నాల నిర్మాణం గావించారు. ఆయన శిష్యగణం అక్కడే సంస్మరణ కార్యక్రమాలు జరుపగా, 1903 తర్వాత పట్టించుకునే స్థితిలో, ప్రముఖ సంగీత విద్వాంసులైన, ఉమయా ల్పురం కృష్ణ భాగవతార్, సుందర భాగవతార్లు తమ గురువు సమాధి దయనీయ స్థితికి చలించి, పునరు ద్ధరణ గావించారు. 1905లో త్యాగ య్య వర్ధంతి దినాన తిరువయ్యూ రులో, అన్నదానం, సంప్రదాయ పూజలు ఘనంగా నిర్వహించారు. నాటినుండి దేశంలో పలుచోట్ల ఆరాధనోత్సవాలు నిర్వహి స్తుండడం ఆనవాయితీగా వస్తున్నది. అలాగే త్యాగయ్య జన్మదినం రోజుని భారతీయ సంగీత దినోత్సవంగా జరుపు కుంటారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## ప్రియాంక ప్రకటనతో మరితం వేడెక్కిన యూపి

కాంగ్రెస్ వ్యూహాత్మ ప్రకటనగా భావిస్తున్న నిపుణులు
ముక్కోణపు పోటీలో విజేత ఎవరన్న ఉత్కంఠ

లక్నో,జనవరి22 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆసక్తిక పరిణామాలు చోటు చేసుకుంటు న్నాయి. యోగి ప్రభుత్వాన్ని గద్దె దింపే లక్ష్యంతో అటు కాంగ్రెస్, ఇటు అఖిలేష్ యాదవ్‌లు వేగంగా పావులు కదుపుతున్నారు. కులాల కుంపటి రగిలిస్తున్నారు. అఖిలేశ్ బిసిల ఓట్లపై గురి పెట్టగా కాంగ్రెస్ యూత్, మహిళల ఓట్లపై ఆధారపడింది. దానికి స్టార్ కాంపెయినర్‌గా ప్రియాంక నిలిచారు. అంతేగాకు తానే కాబోయే సిఎం అభ్యర్థినని సంకేతాలు ఇచ్చారు. ఇది ఓటర్లను ప్రభావితం చేస్తుందా లేదా అన్నది చూడాలి. యోగి ఆదిత్యనాథ్ మాత్రం తన పాలనా కాలంలో రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకుని పోయిందీ ప్రచారం చేస్తున్నారు. మోడీ ఇమేజ్, అయోధ్య, కాశీ, మధుర అంశాలు కలసివచ్చేలా ఉన్నాయి. ఇకపోతే అన్నీ తానై ముందుడి యూపీ కాంగ్రెస్ బాధ్యతలను భుజాన వేసుకుని ప్రియాంక ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే బీజేపీ, ఎస్పీ సీఎం అభ్యర్థులు తేలిపోవడంతో.. కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరు అనేది ప్రశ్నగా మారింది.. ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను విడుదల చేసిన సమయంలో కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరు అని మీడియా ప్రతినిధులు ఆమెను ప్రశ్నించగా.. నేనే ఎందుకు అనుకోకూడదుని సమాధానం ఇచ్చారు ప్రియాంక.. ఆ వెంటనే తాను ఎన్నికల్లో పోటీచేసే విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కూడా చెప్పారు.. కానీ, ఇక కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ప్రియాంకనే అంటూ జోరుగా ప్రచారం సాగుతోంది..

ఈ విషయంపై మరోసారి జాతీయ మీడియా ప్రియాంక గాంధీ వాద్రాను సంప్రదించింది.. దీంతో.. దానిపై మరింత క్లారిటీ ఇచ్చారామె.. తాను సీఎం ఫేస్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన ఆమె.. అది అతిశయోక్తిగా కామెంట్ చేశారు.. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ మినహా ఏ పార్టీతోనైనా ఎన్నికల తర్వాత పొత్తుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు ప్రియాంక గాంధీ.. ఇదే సమయంలో మాయావతి ఎన్నికల్లో ఎందుకు సైలెంట్‌గా ఉన్నారో అర్థం కావడంలేదు. మరోవైపు యూపీలో ప్రచారం వేడెక్కింది. ఎస్పీ రానురాను బలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఎర్రటోపీలు వేడి పుట్టిస్తున్నాయి. ఫిబ్రవరి 10న మొదలై మార్చి 7వ తేదీదాకా మొత్తం ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. 10న ఎన్నికల కౌంటింగ్ జరుగనుది. తాము మంచి స్థితిలో ఉన్నామనేది ఎస్పీ వ్యూహకర్తల భావన. ఈ ఎన్నికల్లో బీజేపీని తుడిచిపెట్టేస్తామని అఖిలేశ్ గట్టి నమ్మకంతో ఉన్నారు. ఎన్నికల షెడ్యూల్ రావడానికి రెండు మూడు నెలల ముందు నుంచే యూపీలో రాజకీయ నాయకుల మాటలు పదునెక్కాయి. బీజేపీ వ్యతిరేక పార్టీలన్నీ ఎస్పీ నేతృత్వంలో ఏకమవుతాయన్న ఆశ ఉన్నా అది సాకారం కాలేదు. కరోనా థర్డ్‌వేవ్ నేపథ్యంలో ఎన్నికల ర్యాలీలు, సభలు, సమావేశాలపై ఈసీ కఠిన ఆంక్షలు విధించింది. ఇప్పుడప్పుడే కరోనా ఉధృతి తగ్గేలా లేదు కాబట్టి ఇవే ఆంక్షలూ ఇకపైనా కొనసాగుతాయి. అందువల్ల నేతలు వర్చువల్‌గా ప్రచారం చేయాల్సిందే. సోషల్ మీడియాలో నాయకుల పోస్టులు తప్ప కుండా హీటును పెంచేటట్లుగా ఉన్నాయి. ఈటెల్లాంటి మాటలతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతూ... యువతరాన్ని, విద్యావంతులైన ఓటర్లను, తటస్థులను ఆకర్షించే ప్రయత్నంలో రాజకీయపార్టీలు ఉన్నాయి. ఈసారి బీజేపీని నిలువరించాలంటే తమ ఓట్లు లౌకిక పార్టీల మధ్యన చీలిపోకూడదని భావించినా విపక్ష కూటమి ఎండమావిగా మారింది. బిజెపికి వ్యతిరేక కూటమికి తానే నాయకురాలినన్నటు, కాంగ్రెస్ స్థానం తనదే అయినటళట్టు పశ్చిమ బెంగాల్ తృణమూల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జి హడావుడి చేస్తున్నారు. దీంతో ప్రతిపక్షాల్లో ఐక్యత ఎండమావిగా మారింది. గోవాలో సైతం మమతా బెనర్జీ ఒంటరి పోరాటం చేస్తున్నారు. ఫిబ్రవరి మార్చి ఎన్నికల ఫలితాల తర్వాత వీరిలో ఎవరి అంచనాలు, ఆశలు ఏమేరకు నిజమయ్యేది తేలిపోతుంది. దీనికితోడు అసలు కమ్యూనిస్టులకు ఉనికి లేకుండా పోయిందన్న భావనా ఉంది. మొత్తంగా చూపి ఎన్నికలు ఎవరిని నిలబెడతాయో..అన్న చర్చ ఆసక్తిగా మారింది.

# మహనీయుడు త్యాగయ్య

తిరుపతి,జనవరి22 : పుష్య బహుళ పంచమి 'త్యాగరాజ స్వామి ఆరాధన' .తంజావూరు దగ్గరి తిరువయ్యార్ అనే ఊరు వాగ్గేయకార త్రయం అని పిలువబడే శ్యామ శాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు, త్యాగరాజ స్వాములను ఒకే సమయంలో మోసిన తల్లి వంటి క్షేత్రం. వీరు ముగ్గురు ద్రవిడ దేశంలో నివసించిన తెలుగు వారు కావడం మన తెలుగు వారి అదృష్టం. మొదటి ఇద్దరు ప్రధానంగా సంస్కృతంలో కృతిరచన చేసినప్పటికీ మన త్యాగరాజుల వారు తెలుగునే ఎంచుకోవడం తెలుగు వారి పరమ సౌభాగ్యం. త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు నేటికి తిరువయ్యారులో బ్రహ్మోత్సవం లాగా జరుపుకుంటారు. ప్రపంచం నలుమూలల నుండి నాదోపాసకులు అక్కడ చేరి ఆరాధనలో భాగంగా త్యాగరాజ స్వామి వారి పంచరత్న కృతులను ముక్తకంఠంతో పాడి బ్రహ్మాత్మైక్య స్థితిని పొంది తరిస్తారు. సంగీత ప్రియులు రసాస్వాదనను పొందుతారు. రాముని దయతో లోటు లేకుండా నిత్య సంతర్పణలు చేసుకునే అయన వైభవాన్ని చూసి ఈర్ష్యాపరులు ఆయన నిత్యం అర్చించే రాములవారి విగ్రహాన్ని నదిలో పారేశారు. దానితో ఆర్తి పొందిన త్యాగయ్య పుణ్య క్షేత్రాలు తిరిగి అనేక కీర్తనలు చేశారు. అప్పటికీ శాంతి చెందక ఉన్న ఆయన ఆర్తి చూసి 'అంతర్ముఖుడవు కారా నాయనా, రామదర్శనం అవుతుంది' అని నారదులు చేసిన ఉపదేశంతో తొంభై ఆరు కోట్ల రామ నామ జపం మొదలు పెట్టారు! ఆ మహాసాధన క్రమంలో ఆయనకు కలిగిన దర్శనాలే పంచరత్న కృతులు అని పెద్దలు చెప్తారు. 'జగదానంద కారకా?' అంటూ రాముణ్ణి నుతించి, 'సాధించెనే ఓ మనసా?' అని నిందా స్తుతి చేసి, 'దుడుకు గల నన్నే దొరకొడుకు బ్రోచురా?' అంటూ భగవద్విరాహాన్ని వ్యక్తం చేసి 'కనకన రుచిరా?' అంటూ ఆయన్ని భావన చేసి రూప లావణ్యాన్ని వర్ణించి, చివరికి సకల భాగవతోత్తములతో కూడిన పరివార సమేతుడైన పట్టాభి రాముణ్ణి అంతరంగంలో చూసి 'ఎందరో మహానుభావులు?' అన్న కీర్తన చేయడంతో ఆయన తపస్సు తురీయ స్థితి చేరింది. అటువంటి పంచరత్నాలని పాడుకుని లేదా విని త్యాగయ్యని స్మరించుకోవడం ఎంతో గొప్ప పూర్వ పుణ్యం ఉంటే తప్ప సాధ్య పడదు.

# సాహిత్య సమ్మోహన శక్తి పానుగంటి రామమూర్తి

అక్షరం మనిషిని చైతన్యం చేస్తుంది. సమాజాన్ని ముందుకు నడిపిస్తుంది. భాషా పరిమళాలను పరిచయం చేస్తూ నిరంతరం భావవ్యాప్తి చేసే వ్యక్తులు అరుదుగా ఉంటారు. అటువంటి కోవకు చెందిన కవి పండితులు, పరిశోధకులు, సాహితీవేత్త పానుగంటి రామమూర్తి.

ఉద్యమాల పోరుగడ్డ జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాఃపురంలో పానుగంటి వేంకటకిష్టయ్య, శశిరేఖలకు ప్రథమ సంతానంగా రామమూర్తి జన్మించారు. ఆ



కుటుంబం సాహిత్యానికి నిలువుటద్దం. పరిచయం అక్కర లేని గ్రంథాలయంగా అనేకానేక సంగీత సాహిత్య చర్చాగోష్ఠులకు చిరునామా కావడంతో సహజ వాతావరణమే పాండిత్య పరంపరలో సాగింది. విద్యాభ్యాసం హనుమాండ్ల ఆగయ్య పంతులు వీధిబడి నుంచి ప్రారంభమై ఖిలాషాపురం ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి , 10వ తరగతి పెద్దపల్లిలో రెగ్యులర్ చదువు పూర్తి చేశారు. కుటుంబ పోషణకు స్వర్ణకార వృత్తి చేస్తూ దూర విద్యా విధానం ద్వారా ఉన్నత విద్యను, ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాద్‌లో 1994లో తెలుగు పండిత శిక్షణ పూర్తి చేశారు. 1994-96 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీజీ పూర్తి చేసి 1997నుంచి 2002 వరకు ఏబీవీ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా, 2002 నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు.

ప్రస్తుతం జనగామ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు. 13వ ఏట ఛందోబద్ధమైన పద్యాన్ని రాసి గురువులు, గ్రామస్థుల ప్రశంసలందుకున్నారు. తెలుగు భాషపై పట్టు సాధించారు. చిన్నతనం నుంచి సాహిత్యంపై మక్కువ ఎక్కువ.

1988లో "యువ సాహితీ కళా సమితి" ఆవిర్భవానికి నాంది పలికింది. ఈ సంస్థకు కీ.శే. చేన్నోజు వేంకటేశం, జి. వై గిరి, చొల్లేటి రామశర్మ, గుజ్జుల నర్సయ్య సలహా మండలిలో ఉండటం విశేషం. ఖిలాషాపురం కేంద్రంగా ఈ సంస్థ లబ్ధప్రతిష్ఠులైన సాహితీమూర్తులతో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. డా. పేర్వారం జగన్నాథం అందించిన తోడ్పాటును రామమూర్తి నిరంతరం వ్యక్తపరుస్తారు. 1989 లో "యువసాహితీ కళా సమితి" ఆధ్వర్యంలో పెర్మాండ్ల యాదగిరి రచించిన 'స్వాతంత్ర్యోద్యమంలో ఖిలాషాపురం' అనే పుస్తకావిష్కరణ కార్యక్రమానికి పేర్వారం జగన్నాథం, కాళోజి నారాయణరావు, ఆవంత్స సోమసుందర్, కాళోజి రామేశ్వరరావు, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, గుజ్జుల వీరయ్య, గుజ్జుల నారాయణ, దూడల సాలమ్మ, నల్లా నర్సింహులు వంటి ప్రముఖులతో వేదికను పంచుకోన్నారు. 1989లో 'కళాభారతి' అనే లిఖిత మాసపత్రికను నడపడం గొప్ప విశేషం. 1990,1991లో శ్రీనాథ, పోతన సాహిత్య ఉత్సవాలు, సారస్వత వికాస సమితి తో కలిసి అనేకానేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో కవిగా తన సృజనకు పదునైన మార్గాన్ని అన్వేషించేందుకు కవి, నాటకకర్త, వైద్యరత్న చొల్లేటి నృసింహరామశర్మ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు గుజ్జుల వీరయ్య, చేతనావర్త కవుల్లో ఒకరైన ఆచార్య పేర్వారం జగన్నాథం, కావేరి గోపయ్య కవి, ఆశుకవి కేశిపెద్ది నారాయణరాజు, తమ తండ్రి వేంకటకిష్టయ్య వంటి వారి ప్రభావంతో సాహిత్యరచన చేశారు. వీరి తండ్రి తెలుగు, సంస్కృతం, ఆంగ్లం, అరబ్బీ, ఫారసీ భాషల్లో పాండిత్యం, తర్కం, జోతిష్యం శాస్త్రాల్లో ప్రావీణ్యం, సంగీతంలో విశేష ప్రతిభగల విద్యాంసుడు. తెలుగు పండిత శిక్షణ కాలంలో పరిణతవాణి అనే



కార్యక్రమంతో సాహితీ శిఖరాలైన మహామహులతో ప్రత్యక్షంగా అనుభవాలను పంచుకొని సాహిత్య మర్మాలను సంగ్రహించిన జిజ్ఞాసి రామమూర్తి.

ఆచార్య బిరుదురాజు రామరాజు, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సి. నారాయణరెడ్డి వద్ద శిష్యుడిగా ప్రత్యక్షంగా వారితో కవితానుశీలతను, రచనా ఔచిత్యాన్ని ఆపోసనపట్టారు. అధ్యాపకుడిగా ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఎంతో మంది సాహచర్యం బోధనను ప్రభావితం చేసింది. విద్యార్థుల మన్ననలను పొంది తెలుగు అధ్యాపక పీఠానికి వన్నె తెచ్చారు. ప్రతిష్టాత్మకమైన రజతోత్సవ సంచిక, వార్షిక సంచిక 'మందార మకరందాలు'కు సంపాదకత్వం వహించారు. ప్రముఖ నటులు స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు చేతులమీదుగా ఆవిష్కరించబడి ప్రశంసలు పొందారు. ఏబీవీ డిగ్రీ కళాశాల రజతోత్సవంలో పాల్గొన్న ఆచార్య హరగోపాల్, ఆచార్య యస్ లక్ష్మణమూర్తి, జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి, జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ ఐ పాండురంగారావు, డా. జయప్రకాశ్ నారాయణ,ఆచార్య జి శ్రీనివాస్ రెడ్డి వంటివారి ఆలోచనలను పంచుకున్నారు. అనంతర కాలంలో విద్యారంగంపై సాధికారికంగా మాట్లాడగలిగే శక్తివంతుడైనాడు రామమూర్తి. డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా ఎందరో విద్యార్థుల భవితకు బాటలు వేశారు. చదువుకు దూరమయ్యామనే నూన్యతాభావాన్ని వారిలో తొలగించి దిక్సూచిగా వారిని కొత్త దారుల్లో నడిపారు. డా. బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ ద్వారా ఆడియో, వీడియో పాఠ్యాంశాల రచన, రేడియో, టీవీ (దూరదర్శన్)లలో రికార్డు, ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలలో పాల్గొన్నారు.దేశ భవిష్యత్తుకు పునాదులు వేసే తరగతి గదిలో విద్యార్థులకు జ్ఞానానందించడం జీవిత సాఫల్యంగా భావిస్తానని కవి చెబుతారు. పోరాటానికే మారు పేరు అయిన ఖిలాషాపురం నుంచి అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తి రామమూర్తి, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు, ప్రో. కేశవరావు జాదవ్ తో జలదృశ్యం, జనగామ సదస్సులలో ప్రో.బియ్యాల జనార్ధన్ రావు, ఆచార్య జయశంకర్ లతో ఖిలాషాపురం చైతన్య మహాసభ ద్వారాను తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించారు. సమాజాన్ని పట్టి పీడించి వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న మద్యం రక్కసిపై పోరాటం చేస్తూ 2009-2015 వరకు స్వచ్ఛంద మద్య బహిష్కరణ వేదికకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహించారు. సుమారు 15 జిల్లాల్లో పర్యటించి అనేక సమావేశాలు, అవగాహన సదస్సులను నిర్వహించారు. తెలంగాణ వికాస సమితి, తెలంగాణ రచయితల సంఘం జనగామ జిల్లా అధ్యక్ష బాధ్యతలను గత 3 సంవత్సరాల నుంచి కొనసాగిస్తున్నారు. జిల్లా విద్యా శాఖ ఆద్వర్యంలో అనేక కార్యక్రమాలకు నిర్వహణ, 2019 లో పోతన భాగవత పద్యపఠన పోటీల కన్వీనర్, ప్రశ్నపత్రాల తయారీ, పిల్లల అభ్యసనాభివృద్ధి ప్రణాళిక రూపకల్పన 2020 వంటి బాధ్యతలు చేపట్టారు.

**సాహిత్య పరంపరలో..**

అక్షర సేద్యంలో నిరంతరం శ్రమించే కృషీవలుడైన రావికంటి వసునందన్ పరిచయంతో విస్తృతమైన కావ్యలోకాన్ని తనలో ఆకళింపు చేసుకున్నారు. వారి ప్రోద్బలంతో తెలుగులో దీర్ఘకావ్యాలు - ఆచార్య వసునందన్ విశిష్టత అనే పీ.హెచ్.డీ సిద్ధాంత గ్రంథం 2018 (ద్రావిడ విశ్వవిద్యాలయం కుప్పం ఆ.ప్ర) ద్వారా తన పరిశోధనా సిద్ధాంతాన్ని రూపొందించారు. ఆచార్య యస్వీ రామారావు పర్యవేక్షణలో పి.హెచ్.డీ పూర్తి చేశారు.

పల్లె- మనిషై పుట్టాలని...కవితా సంపుటి),రెండు వైపులా పదునైన కలం వీరికి సొంతం, ఛందోబద్ధమైన అలంకారిక పద్య కావ్యమైనా, సరళ భావాలతో అనతిపదాలతో అనంతార్థాన్నిచ్చే వచన కవిత్వానికైనా అందెవేసిన చేయి. వీరి మొదటి రచనే పద్యకావ్యం కావడం విశేషం. పద్యం, గద్యం,దండకం, వచన కావ్యం, దీర్ఘకావ్యం, నానీలు, వ్యాసాలు పాఠ్యాంశ రచనలతో సాహితీసేవలో నిరంతరం ప్రయాణించే బహుదూరపు బాటసారి రామమూర్తి.

హనుమత్ శతకం (కందపద్యాలు), సర్దార్ సర్వాయి పాపన్న (పద్యకవిత్వం - ఖండకావ్యం), నిరీక్షణ (ఖండకావ్యం), మనిషై పుట్టాలని.. (వచన కవిత్వం ముద్రితం2016), ప్రవహించే కాలం (వచన కవిత్వం), చెరువు (దీర్ఘకావ్యం), ఖిలాషాహపురం సాహితీమూర్తులు, తెలుగులో దీర్ఘ కావ్యాలు - రావికంటి వసునందన్ విశిష్టత (సిద్ధాంత వ్యాసం) ఇంకా వివిధ సాహిత్య వ్యాసాలు.

నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం మార్పు కోసం కాంక్షించే వ్యక్తి రామమూర్తి. 2018లో తెలుగు మహాసభల్లో భాగంగా స్వగ్రామం ఖిలాషాపురంలో జనగామ జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన సారధ్యంలో 'రంగరాజు కేశవరావు పేర్వారం జగన్నాథం సాహితీ సమాలోచన' అనే కార్యక్రమానికి అధ్యక్షత, జనగామలో బృహత్ కవిసమ్మేళన అధ్యక్షత వహించారు. హైదరాబాద్ తెలుగు మహాసభలలో పద్యకవితా సదస్సుకు అధ్యక్షత, రవీంద్ర భారతి, త్యాగరాయ గాన సభ, తెలుగు విశ్వవిద్యాలయంలలో అనేక సభల్లో పాల్గొన్నారు. తేజ సాహిత్య పురస్కారం, ఆచార్య రావికంటి వసునందన్ ప్రతిభా పురస్కారం, శ్రీ దివ్య సంజీవని హనుమదాశ్రమం నిజామాబాదు వారి తెలంగాణ రాష్ట్ర స్థాయి సాహితీ పురస్కారం, ఉత్తమ ఉపాధ్యాయులుగా అనేక సాహితీ సంస్థల నుంచి సన్మానింపబడ్డారు.

కవి గాలికి మాటలను నేర్పించి, కొండలకు స్పందనలద్ది, ఆకాశానికి దారులు పరిచి అణచబడ్డ వ్యక్తులకు శక్తినిచ్చి, చైతన్యవంతుల్ని చేస్తారు. సమాజ ముఖచిత్రం పై హావభావాలను ప్రకటింపచేసే పదునైన కవితలతో నిరంతరం ప్రయాణిస్తారు. హితేన సహితం సాహిత్యం. సాహిత్యం మంచిని కోరుతుంది, అభివృద్ధిని నిర్మిస్తుంది, బలమైన ఆలోచనలకు పునాదులు వేస్తుందని నమ్మే వ్యక్తి రామమూర్తి. నైపుణ్యాలతో కూడిన వేగవంతమైన పోరాటాన్ని తన సృజనతో వ్యక్తీకరిస్తారు. సమాజంలో మార్పును కాంక్షించే వాడే కవి అన్న వాక్యానికి అక్షర సత్యం పానుగంటి రామమూర్తి.

గుడికందుల కృష్ణ
ప్రజామంటలు రిపోర్టర్
జనగామ
9440973305

# తెలంగాణలో 45,567 మందికి కరోనా లక్షణాలు

మొదటిపేజీ తరువాయి..

వేశారు. కరోనా కట్టడిలో భాగంగా ఏమైనా మీటింగ్స్ ఉన్నా...జూమ్ ద్వారా నిర్వహిస్తున్నారు. అటు గాంధీభవన్ కు కూడా కొత్తవారిని రానివ్వటం లేదు. కాంగ్రెస్ గాంధీభవన్ లో మాత్రం అడపదడపా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన నేతలకు కరోనా సోకి ఐమ్ ఐసోలేషన్‌లో ఉంటున్నారు. మరోవైపు బిఆర్కె భవన్ లో వరుసగా అధికారులు కరోనా బారిన పడుతుండటంతో... రోజు వచ్చే ఆఫీసర్ల సంఖ్య కూడా తగ్గింది. చాలా వరకు సచివాలయ అధికారులు ఇంటి నుంచే పనిచేస్తున్నారు. స్వల్ప లక్షణాలు కనిపించినా... టెస్టులు చేయించుకుంటున్నారు. ఫీసులో పలువురికి కరోనా సోకడంతో.. ఆఫీసుకు వచ్చేవారి సంఖ్య తగ్గింది. ఇప్పటి వరకు 670 మంది సిబ్బందికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో ఎక్కువగా కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. చాలా సెంటర్స్ లో దాదాపు 30 శాతంపైగా పాజిటివిటీ రేట్ వస్తోంది. అదిలాబాద్ జిల్లాలో కరోనా కేసులు విజృంబిస్తున్నాయి. మహారాష్ట్ర సరిహద్దుని ఆనుకుని ఉన్న ఈ జిల్లాలో మొదటి నుంచి కేసుల పెరుగుదల భారీగానే ఉంది. అయితే గత కొద్ది రోజులుగా మళ్లీ పెరుగుతున్నాయి. ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్న ప్రచారంతో ప్రజల్లో నిర్లక్ష్యం పెరిగింది. ఎంతగా జరిమానాలు విధిస్తున్నా ప్రజలు మాస్కులు ధరించకుండా.. సోషల్ డిస్టెన్స్ పాటించకపోవడం వల్ల కేసులు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కరోనా కేసుల పెరుగుతున్న నేపథ్యంలో తాంసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఒక డాక్టర్ స్వల్ప అస్వస్థతకు గురికావడంతో అనుమానంతో పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ కు కరోనా సోకినట్లు నిర్ధారణ కావడంతో అక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బంది అందరికీ పరీక్షలు చేయించగా.. ఆరుగురికి కరోనా సోకినట్లు తేలింది. దీంతో ఇవాళ శనివారం ఆసుపత్రికి తాళం వేశారు. తాంసి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ సహా ఆరుగురికి కరోనా సోకడంతో ఆసుపత్రిలో వైద్య సేవలు తాత్కాలికంగా నిలిపివేశారు. డిస్ ఇన్ ఫెక్షన్ చేసేందుకు ఆసుపత్రి మొత్తం శానిటైజ్ చేయడంతోపాటు పరిసరాలను శుభ్రం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వైద్యాధికారులు వెల్లడించారు. ఇకపోతే చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కు కరోనా నిర్ధారణ అయింది.నిన్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాస్కులు ధరించలేదు. లైట్ తీసుకున్నట్లు వ్యవహరించారు. ఇవాళ అనుమానంతో పరీక్షలు చేయించుకోడా కరోనా సోకినట్లు తేలింది. దీంతో ఆయన వెంటనే స్పందించి హోం ఐసొలేషన్ పాటిస్తున్నట్లు ప్రకటించారు. తనను కలిసిన వారందరూ కరోనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పని ఉంటే ఫోను ద్వారా సంప్రదించాలని కోరారు. మాస్కులు,శానిటైజర్ లు విధిగా వాడాలని సూచించారు.ప్రజలు కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. నిన్న నియోజకవర్గంలో జరిగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో మాస్క్ లేకుండా పాల్గొన్న ఎమ్మెల్యే రవిశంకర్.. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో దళితబంధు లబ్దిదారులకు వాహనాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్, ఇతర నేతలు అధికారులతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్‌కు కరోనా సోకింది. లక్షణాలు కనిపించడంతో ఆయన కరోనా పరీక్షలు చేయించుకున్నారు. అందులో ఆయనకు కరోనా పాజిటివ్ గా నిర్ధారణయింది. తనకు కరోనా సోకిందని వినోద్ కుమార్ తెలిపారు. స్వల్ప లక్షణాలు ఉన్నాయని, కరోనా నిబంధనలు పాటిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ హోం ఐసోలేషన్ లో ఉన్నట్టు చెప్పారు. ఇటీవల తనను కలిసినవారు కరోనా టెస్టులు చేయించుకోవాలని సూచించారు. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని కరోనా నిబంధనలు పాటించాలని వినోద్ కుమార్ కోరారు. ఎలాంటి లక్షణాలు ఉన్న వెంటనే టెస్టులు చేయించుకుని జాగ్రత్త వహించాలని వినోద్‌కుమార్ సూచించారు.పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రవిశంకర్ 24 గంటలు తిరగకముందే కరోనా బారినపడ్డారు. ఇదిలావుంటే కరోనా లక్షణాలు ఉన్నవారికి వెంటనే కోవిడ్ కిట్ ను అందజేస్తున్నామని మంత్రి హరీష్ రావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొవిడ్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పిల్లలు, పెద్దల కోసం ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేశామన్న హరీష్.. ఇందుకోసం కోటి హోం కిట్‌లు సిద్ధం చేశామన్నారు. 370 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ రెడీగా ఉన్నాయని.. వైద్యుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. కరోనా కట్టడిలో భాగంగా ఇంటింటా జ్వర పరీక్ష నిర్వహించి, ప్రజలందరి ఆరోగ్య వివరాలను ఆరోగ్యశాఖ సేకరిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని మంత్రి హరీష్‌రావు సూచించారు. కొవిడ్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని మంత్రి హరీష్‌రావు సూచించారు. 4,416 కేసులు రాగా.. ఇవాళ కాస్త తక్కువ కేసులు వచ్చాయి. రాష్ట్రంలో కొత్తగా 4,393 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. వైరస్ సోకిన ఇద్దరు మృతి చెందారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 7,31,212 కాగా, మరణాల సంఖ్య 4,071గా ఉంది. రాష్ట్రంలో రికవరీ కేసుల సంఖ్య 6,95,942 ఉండగా, తాజాగా 2,319 మంది కోలుకున్నారు. రాష్ట్రంలో రికవరీ రేటు 95.18 శాతం ఉంది. ఇక ఐసోలేషన్‌లో 31,199 మంది ఉన్నట్లు తెలంగా వైద్య, ఆరోగ్య శాఖ శనివారం సాయంత్రం విడుదల చేసిన హెల్త్ బులెటిన్‌లో పేర్కొంది.

ఇక, మొత్తం 1,16,224 శాంపిల్స పరీక్షించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటివరకు 3,12,85,422 కోవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మరోవైపు, ఇవాళ కొత్తగా నమోదైన కేసుల్లో అత్యధికంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 1,643 మందికి మహమ్మారి సోకినట్లు తెలిపారు. తర్వత స్థానాల్లో మేడ్చెల్ జిల్లాలో 421 మంది, రంగారెడ్డి జిల్లాలో 286 మంది, హన్మకొండ జిల్లాలో 184, ఖమ్మం జిల్లాలో 128 మందికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. ఇక, మిగిలిన జిల్లాల్లో 100 లోపే కోవిడ్ కేసులు వెలుగు చూశాయి.



# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

ఆదేశించింది. ఇక ప్రభుత్వం జారీ చేసిన నోటీసులో 50 శాతం టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాఠశాలలకు హాజరుకావాలని అధికారులు పేర్కొన్నారు. విద్యా సంవత్సరం నష్టపోకూడదనే ఉద్దేశంతో ఆన్‌లైన్ క్లాసులకు సర్కారు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రైవేటు పాఠశాలలు ఇప్పటికే ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నవిషయం తెలిసిందే.ఇదిలా ఉంటే పొడగించిన సంక్రాంతి సెలవుల్లో జేఎన్‌టీయూ, ఉస్మానియా యూనివర్సిటీలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నవిషయం తెలిసిందే. అయితే తాజాగా పాఠశాల విద్యా విభాగం ఆన్‌లైన్ క్లాసుల వైపు మొగ్గు చూపింది. మరి ఇంటర్ తరగతుల విషయంలో బోర్డ్ ఎలాంటి ప్రకటన చేస్తుందో చూడాలి. ఇక కరోనా సెకండ్ వేవ్ అనంతరం ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి తరగతులను ప్రారంభించిన విషయం తెలిసిందే. విద్యా సంవత్సరం ఆలస్యంగా ప్రారంభం కావడంతో సిలబస్‌ను 70 శాతానికి తగ్గించారు.

# ధరణి బాధితులకు అండగా కాంగ్రెస్

**వారం రోజుల పాటు భూ పరిరక్షణ ఉద్యమం**
**బిచ్చగాళ్లలా ఎమ్మార్వో ఆఫీస్ ల ముందు భూ యజమానులు**
**ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్**

హైదరాబాద్,జనవరి22: పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నేతృత్వంలో ధరణి వల్ల ప్రజల కష్టాలపై చర్చ జరిగిందన్నారు ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్. ధరణి వల్ల లక్షలాది మంది యజమానులు రికార్డులు పట్టుకొని బిచ్చగాళ్ల లాగా ఎమ్మార్వో ఆఫీస్



ల ముందు తిరుగుతున్నారని విమర్శించారు.

భూ సర్వే చేసి..రికార్డుల సవరణ చేయాల్సింది. ప్రభుత్వం అనాలోచితంగా ధరణి విధానాన్ని తీసుకొచ్చింది. ఎక్స్ సర్వీస్ మెన్ తమ భూమికి కూడా వాళ్ళు ఓనర్లుకాదని ధరణి చూపుతుంది. అనేక సర్వే నంబర్లు మిస్సయ్యాయి..మ్యుటేషన్ పోయింది.ధరణి బాధితులకు అండగా వారం రోజుల పాటు భూ పరిరక్షణ ఉద్యమం చేపడతామన్నారు శ్రవణ్.మండల కేంద్రాల్లో భూ సమస్యలు ఎదుర్కొంటున్న ధరణి బాధితుల దగ్గర వినతి పత్రాలు స్వీకరిస్తామన్నారు. రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తాం. ధరణి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎస్సీ ఎస్టీ ల అసైన్డ్ భూములను లాక్కున్నారు. ధరణి పోర్టల్ వల్ల సెక్యూరిటీ ఎంత వరకు ఉందని తెలియదు.భూముల రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ పెంచుతున్నామని ప్రభుత్వం చెప్తుంది..ప్రాజెక్టులకు లక్షల ఎకరాల భూమి లాక్కుంది..అప్పుడు భూముల విలువ ఆధారంగా లెక్కలు కట్టలేదు. దీంతో భూమి కోల్పోయిన బాధితులు నష్టపోయారు. భూసేకరణ జరిగిన తరువాత ధరలు పెంచుతున్నామని ప్రజల నోట్లో మన్ను కొట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వ ఖజానా ను పెంచుకోవడానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డ్యూటి కూడా పెంచాలని చూస్తున్నారని శ్రవణ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ధరణి బాధితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే ప్రధాని ,రాష్ట్రపతిని కలుస్తామన్నారు.

# దేశ ప్రగతిలో కలెక్టర్ల పాత్ర కీలకం

మొదటిపేజీ తరువాయి..

పథకాలను అమలు చేయడంపై దేశవ్యాప్తంగా ఉన్న జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక యంత్రాంగం కలిసికట్టుగా ఓ జట్టుగా పని చేస్తుండటం వల్ల ఈ జిల్లాల్లో సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇతరుల ఆకాంక్షలు మన సొంత ఆకాంక్షలు అయినపుడు, ఇతరుల కలలు నెరవేరడం మన విజయానికి కొలమానం అయినపుడు, ఆ కర్తవ్య మార్గం చరిత్రను సృష్టిస్తుందని చెప్పారు. నేడు అభ్యుదయ కాంక్షగల జిల్లాల్లో ఈ చరిత్రను సృష్టిస్తుండటం మనం చూస్తున్నామన్నారు. పై స్థాయి నుంచి క్రింది స్థాయికి, అదేవిధంగా క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు పరిపాలన పక్రియ సజావుగా జరగడం కోసం పాలనా యంత్రాంగం, ప్రజల మధ్య ప్రత్యక్ష, మానసిక అనుబంధం ఉండాలని పిలుపునిచ్చారు. అభ్యుదయ కాంక్షగల జిల్లాల్లో మన దేశం సాధిస్తున్న విజయాలకు ప్రధాన కారణం ఏకాభిముఖత, కేంద్రీకరణ అని తెలిపారు. అవే వనరులు, అదే ప్రభుత్వ యంత్రాంగం, ఆ అధికారులే అయినప్పటికీ ఫలితం మాత్రం విభిన్నంగా ఉందన్నారు. ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఎలాంటి ఉత్సాహంతో ఉన్నారో అదే ఉత్సాహంతో దేశ కోసం సివిల్ సర్వెంట్లు పని చేయాలని పిలుపునిచ్చారు. అభ్యదయ కాంక్షగల ప్రతి జిల్లాలోనూ గడచిన నాలుగేళ్ళలో జన్ ధన్ ఖాతాలు నాలుగు నుంచి ఐదు రెట్లు పెరిగాయన్నారు. దాదాపు ప్రతి కుటుంబానికి ఓ మరుగుదొడ్డి ఉందన్నారు. ప్రతి గ్రామంలోనూ విద్యుదీకరణ జరిగిందన్నారు. పేదల ఇళ్ళకు విద్యుత్తు చేరడం మాత్రమే కాకుండా ప్రజల జీవితాల్లో శక్తిని నింపిందన్నారు. దేశ వృద్ధిలో ఇవి కీలకంగా మారాయని తెలిపారు. కలెక్టర్ల అందరి కృషితో ఆశావహ జిల్లాలు ఆటంకాలకు బదులు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి.మెరుగైన పరిపాలనకు సాంకేతికత, ఆవిష్కరణలు చాలా ముఖ్యమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆశావహ జిల్లాల్లో పనిచేస్తున్న కలెక్టర్లు వారి జీవితాలు అభివృద్ధి చెందడం చూసి ఎంతో ఆనందంగా ఉన్నారని మోదీ అన్నారు. కలెక్టర్లు ఇతర జిల్లాల విజయాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. అలానే భవిష్యత్తులో వచ్చే సవాళ్లను కూడా అంచనా వేయాలన్నారు.



ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకొన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. అర్చకులు స్వాగతం పలికి, ఆశీర్వచనం ఇవ్వగా దేవస్థానం ఈ.ఓ. శ్రీనివాస్ శేషవస్త్ర ప్రసాదం అందజేసారు. వీరి వెంట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి సంగి శేఖర్, అర్చకులు బొజ్జ రమేష్, నెరేళ్ల శ్రీనివాసచార్య, నంబి శ్రీనివాస చార్య, పాల్గొన్నారు.



జనగామలోని 13వ వార్డులో ఎన్రోలర్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిజిటల్ సభ్యత్వాల నమోదులో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, కో కన్వీనర్ ఎం.డి.ఫయాజ్, సీనియర్ నాయకులు నిర్మల యాదగిరి, బండారు శ్రీకాంత్, శ్రవణ్.



చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో సమ్మక్క- సారలమ్మ జాతరలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, మరియు జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి. వారు అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి మొక్కలు సమర్పించారు.

## కీ.శే. ఎంపీటీసీ అనుమాండ్ల రాఘవరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్


**కొడిమ్యాల జనవరి 22 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో పూడూరు ఎంపీటీసీ కీ.శే. అనుమాండ్ల రాఘవరెడ్డి (రఘు) స్మారక క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా 22.01.2022 శనివారం రోజున మండల



ప్రజాప్రతినిధులకు మరియు పత్రికా విలేఖరుల మధ్య (పొలిటికల్ టీం వర్సెస్ ప్రెస్ క్లబ్ టీం) జరిగిన క్రికెట్ మ్యాచ్ లో ప్రజాప్రతినిధుల జట్టు విలేఖరుల జట్టుపై గెలుపొందింది. ఈ మ్యాచ్ లో గాడిచెర్ల శ్రీకాంత్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ధి మ్యాచ్ గా నిలిచారు. ఈ మ్యాచ్ లో ప్రజాప్రతినిధుల జట్టు తరపున సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కృష్ణారావు, కొడిమ్యాల సింగిల్విండో ఛైర్మెన్ రాజనర్సింగరావు, వైస్ ఎంపీపీ ప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చెట్లపై నుండి పడి మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు 25 వేల చెక్కులు

**ఇబ్రహీంపట్నం జనవరి 22 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ సంఘాల నాయకుల విజ్ఞప్తులను వృత్తి ప్రమాద సంఘటనలను వివరించి నందున స్పందించి బి.సి కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ & గీతకార్మికుల కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం గౌడ్ ఐఏఎస్ కు ప్రభుత్వం బాధ్యతలు ఇచ్చినందున రాష్ట్రంలో నున్న




సమస్త గౌడ సంఘాల పక్షాన గీత కార్మికుల మరియు కుటుంబాల పక్షాన హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు. ఇట్టి క్రమంలో ఈ మధ్య కాలంలో వృత్తి పనిలో తాటి, ఈత చెట్లపై నుండి మరణించిన గీతకార్మికుల మూడు కుటుంబాలకు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన మృతుడు సుద్దాల దేవయ్య భార్య లక్ష్మీకి 25,000/-రూ.లు తేది: 22-1-2022 న ఆయా జిల్లాల అధికారులకు పంపించారు. ఇట్టి కార్యక్రమంలో పాలుపంచుకున్న సంఘ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం నాయకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సంబంధిత అధికారులు రాష్ట్ర, జిల్లా నాయకులు రెండు, మూడు రోజుల్లో మృతుని కుటుంబానికి పంపిణీ చేస్తారు. సహకరించిన వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ (సంఘం రిజిస్టర్ నెంబర్ 488/15) అధ్యక్షుడు నేరెళ్ల సుభాష్ గౌడ్ తెలిపారు.

కరీంనగర్ పట్టణం 59వ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి జ్వరం సర్వే చేస్తున్న కార్పోరేటర్ గందె మాధవితో పాల్గొన్న ఆర్పిలు మంజుల, కవిత మరియు సెవెళ్ల గంగన్న



## ఈజీఎంఎం సపోర్ట్ ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి, డ్రైవింగ్‌లో శిక్షణ

**జగిత్యాల జనవరి 22 (ప్రజామంటలు):** ఈజి ఎంఎం సపోర్ట్ ద్వారా నడుస్తున్న ప్రోగ్రాం ఇది. తంగడపల్లి ఇది రాజన్న సిరిసిల్ల జిల్లా తంగడపల్లి మండలములోని మండపల్లి గ్రామములో ఉంది. ఇది గ్రామీణ యువతకు ఉపాధి కలిగిస్తున్నది. కావున ఈ బంగారు అవకాశాన్ని వినియోగించుకోండి.

మీ జీవితాలలో వెలుగులు నింపు కొండి. మీకు సువిశాలమైన, ప్రశాంతమైన వాతా వరణంలో డ్రైవింగ్ నేర్పించబడును. థియరీ క్లాసులు మరియు ప్రాక్టికల్ క్లాసులు నిర్వహించబడును. అడ్మిషన్స్ జరుగుతున్నాయి. త్వరపడండి అన్నారు తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రచారకర్తగా నియమించబడ్డ షేక్ చాంద్ పాషా.

**అభ్యర్థులకు ఉండవలసిన అర్హతలు...**

(1) అభ్యర్థి వయసు: 20 నుండి 28 సం. వయసు కలిగి ఉండి తప్పకుండా గ్రామీణ ప్రాంత అభ్యర్థి అయి ఉండాలి. (2) చదువు: పదవ తరగతి పాస్ లేక ఫెయిల్. (3) ఎత్తు: 160 సెంటీమీటర్ల పైన ఉండాలి. (4) భారతదేశంలో ఎక్కడైనా డ్రైవర్ ఉద్యోగం చేయుటకు సిద్ధంగా ఉండాలి. (5) శిక్షణ కాలం 90 రోజులలో 60 రోజులు సిరిసిల్ల ఇన్స్టిట్యూట్ నందు 30 రోజులు అప్రెంటిస్షిప్ ఉంటుంది.

లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరము పూర్తి అయి ఉన్న వారికి హెవీ మోటార్ వెహికల్ శిక్షణ ఇవ్వబడును. ఏ విధమైన లైసెన్స్ లేని వారికి లైట్ మోటార్ వెహికల్ శిక్షణ ఇవ్వబడును. మీకు ఏ విధమైన సందేహాలు ఉన్నా ఈ చరవాణి 89854



31720కి కాల్ చేయగలరు.

మా అడ్రస్: మండేపల్లి గ్రామము, తంగళ్ళపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ - 505405.

ఇది తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్, ఏ జాయింట్ వెంచర్ బిట్వీన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ మరియు యు.ఎస్ అశోక్ లేలాండ్ లిమిటెడ్ అని తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రచారకర్తగా నియమించబడ్డ షేక్ చాంద్ పాషా, 9949321330 జగిత్యాల ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ మేధా స్కూల్‌లో స్టూడెంట్స్‌కు వ్యాక్సినేషన్

**సికింద్రాబాద్ జనవరి 22 (ప్రజామంటలు):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శ్రీ మేధా ఇంటర్నేషనల్ హైస్కూల్ లో శనివారం 15-18 వయస్సు కలిగిన టీనేజ్ స్టూడెంట్స్‌కు కోవిడ్ వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈసందర్భంగా అర్హత కలిగిన స్టూడెంట్స్‌కు స్థానిక వైద్య సిబ్బంది కోవాగ్జిన్ మొదటి డోసు టీకాను ఇచ్చారు. ప్రిన్సిపాల్ అన్నపూర్ణ మాట్లాడుతూ.... ప్రస్తుతం కరోనా వైరస్ వేగంగా వ్యాపిస్తున్నందున ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు. టీకా తీసుకోవడం వలన తమను తాము రక్షించుకోవడమే కాకుండా ఎదుటివారిని కూడా కాపాడిన వారమవుతామన్నారు. టీకాపై ఎవరూ కూడ ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, నిర్భయంగా టీకా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వీరేందర్ రెడ్డి, రిజిస్ట్రర్ పర్సన్ భవాని, ఆశా కార్యకర్తలు సుష్మా, త్రివేణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.





**వ్యాక్సిన్‌తో వైరస్‌కు దూరంగా ఉండవచ్చు**

**- వై. జనని, టెన్త్ క్లాస్ స్టూడెంట్**

కరోనా ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రస్తుత సమయంలో కేంద్ర ప్రభుత్వం టీనేజ్ వాళ్ళకు కూడ వ్యాక్సిన్ ఇవ్వడానికి నిర్ణయించడం శుభ పరిమాణం. మా స్కూల్ యాజమాన్యం స్పందించి మాకు టీకాలు ఇప్పిం చడం పట్ల మేము సంతోషంగా ఫీలవుతున్నాం. ఇంకో డోసు వేసుకుంటే మేము కొంత నిర్భయంగా ఉండగ లుగుతాము.

## బిజెపి ప్రజాదరణ పాలన

### విశ్వసనీయతతో ప్రపంచంలో ప్రధాని మోదీ నంబర్ వన్

**కరీంనగర్ జనవరి 22 (ప్రజామంటలు):** ప్రపంచంలోనే బిజెపి ప్రధాని నరేంద్ర మోదీనెంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకోవడం మోడీ ప్రభుత్వ పరిపాలన పట్ల ప్రజలకున్న నమ్మకం, విశ్వసనీయతను మరోసారి రుజువు చేసిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతదేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా అనేక సాహసోపేత, చారిత్రక నిర్ణయాలను తీసుకుందని చెప్పారు. 75 ఏళ్ల భారతదేశ పాలనలో చేయలేని నిర్ణయాత్మక పనులను ప్రధాని నరేంద్ర మోడీ 7 ఏళ్ల పాలనలో శబ్దంగా పూర్తి చేశారని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్, 370 ఆర్టికల్ రద్దు, నోట్ల రద్దు, జిఎస్టి, త్రిపుల్ తలాక్, రామమందిర నిర్మాణం, మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, విదేశాలకు కరోనా టికా లాంటి అనేక కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రభుత్వం దిగ్విజయంగా, విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. గత భారత దేశ పాలనకు భిన్నంగా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తీసుకున్న అనేక సంచలన, చారిత్రక నిర్ణయాలతో దేశానికి ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు.

140 కోట్ల దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలనను కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వ నిర్ణయాలను దేశ ప్రజలందరూ స్వాగతిస్తున్నారని, తీవ్రవాదం, ఉగ్రవాదం, పక్కన శత్రు దేశాల దూకుడుపై మోడీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని, ప్రజల భద్రత కోసం,శత్రు దేశాల నుండి దేశాన్ని సురక్షితంగా ఉంచడానికి అనేక కఠిన చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజా ఆమోదయోగ్యమైన పరిపాలన, జనాదరణతో ప్రపంచంలో బిజెపి ప్రధాని మోడీ నెంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకున్నారని, ఇది దేశ ప్రజలందరి విజయమని, గర్వించదగ్గ విషయమన్నారు.

## బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

**కరీంనగర్ జనవరి 22 (ప్రజామంటలు):** రాష్ట్రపతి ఉత్తర్వులు-2018,జీవో 317 ద్వారా ఉపాధ్యాయులను వివిధ జిల్లాలకు కేటాయించబడిన సందర్భంలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. రఘుశంకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను శనివారం ఆ సంఘ కార్యాలయంలో ఆవిష్కరించిన రఘుశంకర్ రెడ్డి మాట్లాడుతూ లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్‌లో భాగంగా అనేక మంది స్థానిక ఉపాధ్యాయులు వేరే జిల్లాలకు కేటాయించబడినందున వారిని వారి స్వంత జిల్లాలకు వచ్చే విధంగా చూడాలని, సీనియారిటీ లోపాల అప్పీళ్లను పరిష్కరించాలని, భార్యా భర్తలను ఒకే జిల్లాకు కేటాయించాలని, దూర ప్రాంతాలకు కేటాయించబడిన వితంతువులు, ఒంటరి మహిళలకు న్యాయం చేయాలని, పరస్పర బదిలకు అవకాశం కల్పించాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాజిరెడ్డి మాట్లాడుతూ వేసవిలో అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులకు బదిలీలు చేసి, ప్రమోషన్లు ఇవ్వాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్ని భర్తీ చేయాలని, అప్పటివరకు కనీసం విద్యా వాలంటీర్లను అయినా నియమించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అటుకుల శ్రీనివాస రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డి. ఏసురెడ్డి, జిల్లా పూర్వ అధ్యక్షులు పి.ఈశ్వర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి.సత్య నారాయణ రెడ్డి, బి.రమేష్, రాష్ట్ర కౌన్సిలర్లు సుదర్శన్ రెడ్డి, బి.వి. ప్రవీణ్ కుమార్, బాధ్యులు పి.రాజు, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిహెచ్ స్థాపించి నాలుగేళ్ళు...

### కేక్ కట్ చేసిన డాక్టర్ సుగుణాకర్ రాజు

**జనగామ జనవరి 22 (ప్రజామంటలు):** జనగామ ఎంసీహెచ్ ఆసుపత్రి స్థాపించి నాలుగేళ్ళు పూర్తైన సందర్భంగా శనివారం సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు కేక్ కట్ చేశారు. ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు 15766, డెలివరీలు చేసి 13787 కేసీఆర్ కిట్లు అందజేశామని, ప్రభుత్వం అందిస్తున్న కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ సుగుణాకర్ రాజు కోరారు. అన్ని రకాల 57 రకాల రక్త పరీక్షలు చేస్తున్నామని, అమ్మ ఒడిలాగా 102 వాహనాల ద్వారా ఎంసీహెచ్ హాస్పిటల్ సర్వీసులను వినియోగించుకోవాలని కోరారు. హెల్ప్ లైన్ నం. 8328088337 జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ సుగుణాకర్ రాజు కోరారు. నిరంతరం కలక్టర్ శివలింగయ్య పర్యవేక్షణ వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. కొవిడ్ గురించి ఆందోళన చెందవద్దని, మాస్క్ తప్పనిసరిగా ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, శానిటైజ్ చేసుకోవాలని అన్నారు. పిల్లల డాక్టర్ అందుబాటులో ఉన్నారని, వారి సేవలు ఉపయోగించుకోవాలన్నారు. అన్ని రకాల వ్యాధులకు చికిత్స, పడకలు, పరికరాలు ఉన్నాయని, తెలంగాణలో అత్యదిక డెలివరీలు చేసిన ఘనత జనగామ ఆసుపత్రి కి ఉందని, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అభినందించారని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ తాటి కొండ రాజయ్య సహకారమందిస్తున్నారని తెలిపారు.





కరోనా కారణంగా మూసివేసిన విద్యాసంస్థలు తిరిగి పునః ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కరీంనగర్ ఏబీవీపీ కన్వీనర్ నైతం మహేష్. పాల్గొన్న విభాగ్ మహిళ కన్వీనర్ సౌమ్య, జోనల్ ఇంచార్జి పూసాల విష్ణు, నందు, వరుణ్, సమిత్ రెడ్డి తదితరులు

## హిమ్మత్ రావుపేట్‌లో ఇంటింటి జ్వరం సర్వే

**కొడిమ్యాల జనవరి 22 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేట్ గ్రామంలో శనివారం రోజున ఇంటింటికి జ్వరం సర్వే ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి సర్పంచ్ పునుగోటి కృష్ణారావు నిర్వహించి, గ్రామంలో జ్వరం మరియు కోవిడ్



లక్షణాలు ఉన్నవారికి హోం ఐసోలేషన్ కిట్లను అందించారు. రెండో డోస్ కావలసిన వారికి వేశారు. కరోనా ఓమిక్రాన్ వైరస్ విస్తరిస్తునందువల్ల గ్రామంలోని ప్రజలు అందరూ భౌతిక దూరం పాటించాలని, తప్పనిసరిగా మాస్క్ ను ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిర్మలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, ఏఎన్ఎం పద్మా, కార్యదర్శి పావని, అంగన్వాడీ,ఆశ సిబ్బంది నాయకులు ఆకునూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో ఇంటింటికి తిరిగి జ్వర సర్వేలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ అందే స్వరూప స్వామి, పంచాయతీ కార్యదర్శి వెంకట రమణారెడ్డి. పాల్గొన్న ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, పంచాయతీ సిబ్బంది

## పాండుచారి ఆశయాలను నెరవేర్చాలి

**సికింద్రాబాద్ జనవరి 22 (ప్రజామంటలు):** బీజేపీ సీనియర్ నేత, దివంగత ఎం. పాండుచారి చూపిన బాటలో ప్రతి బీజేపీ కార్యకర్త పయనించి, ఆయన ఆశయాలను నెరవేర్చాలని పలువురు వక్తలు కోరారు. శనివారం పాండుచారి జయంతి సందర్భంగా బీజేపీ దళిత మోర్చా నాయకులు అంగముత్తు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పద్మారావునగర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన జయంతి కార్యక్రమంలో కేకు ను కట్చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పాండుచారి



స్థానిక ప్రజలకు, పార్టీకి చేసిన సేవా కార్యక్రమాలను పలువురు స్మరించుకున్నారు. పాండుచారి ఆత్మకు శాంతి కలగాలని వేడుకుంటూ, ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ ఇంచార్జీ తడిసిన రాజశేఖర్ రెడ్డి, నాయకులు గుండు కృష్ణ, వై. సురేశ్, ఉమేశ్ ఖండేల్వాల్, పవన్, కుర్మ శంకర్, అమర్ నాథ్, కృష్ణమూర్తి, ఎక్కాల శ్రీనివాస్, మంత్రి కళావతి, విద్య, సుచరిత, లక్ష్మన్, శివకుమార్, కిషన్, ఎల్లకొండ శ్రీనివాస్, పాండుచారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జ్వరం సర్వే చేసిన పంచాయతీరాజ్ సెక్రటరీ

**తరిగొప్పుల జనవరి 22 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం అధికంగా కరోనా వచ్చినందున ఇంటి వద్దకే మందుల పంపిణీ ప్రక్రియ మొదలు పెట్టినారు. ఇందులో రోగికి కావాల్సిన మందులు యాంటీ బయోటిక్స్, శానిటెజర్, మాస్కులు, రోగికి ఇస్తున్నారు. ప్రస్తుతం లక్షణాలతో ఎవరైనా ఉంటే వారికి ఇవి ఇవ్వాలి అని ప్రభుత్వం చెప్పగా, అకాల వర్షాల వలన ప్రజలకు జ్వరం దగ్గు జలుబు శరీర నొప్పులు రావడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందడం, ప్రభుత్వం ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ సెక్రెటరీ బాహ్య లక్ష్మీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లకు సహాయ సహకారాలతో ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఈ సర్వేలో నర్మెట, తరిగొప్పుల మండలం మొత్తంలో 77 శాతం ఇండ్లను సర్వే చేయగా అందులో భాగంగా జ్వరం, నొప్పులతో బాధపడుతున్న వారికి 330 కిట్స్ పంపిణీ చేసినారు. రెండు రోజులలో 49 మంది కి కరోనా పరీక్షలు చేయగా అందులో 3 పాజిటివ్ కేసులు వచ్చినవి.

## చొప్పదండి ఎమ్మెల్యేకు కరోనా పాజిటివ్ నిర్ధారణ



**మల్యాల జనవరి 22 (ప్రజామంటలు):** చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కు కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయిందని తెలిపారు. ఈ సందర్భంగా తనను కలిసిన వారందరూ కరోనా పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఏదైనా అత్యవసర పని ఉంటే ఫోను ద్వారా సంప్రదించాలని కోరారు. ప్రజలు కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి అయితే తప్ప బయటకు వెళ్లాలని, తప్పకుండా ప్రతి ఒక్కరూ మాస్కులు పెట్టుకోవాలని, తరచుగా శానిటైజర్ లు వాడాలని కోరారు.



## గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

**జనగామ జనవరి 22 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని, కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి (సిఏపీఎస్ఎస్) జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురామ్ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ చంద్రయ్య కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ.... అంబేద్కర్ లేకుంటే భారత రాజ్యాంగం లేదని, రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిద్రలేని రోజులు గడిపి భారత రాజ్యాంగాన్ని రాసి మన దేశానికి 1949 నవంబర్ 26న రచనా సంఘానికి ఇవ్వగా ఆమోదం పొందిందని అన్నారు. 1950 జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. సర్వసత్తాక సామ్యవాద సార్వభౌమాధికార లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించారని జాతీయ జెండాను ఎగర వేస్తున్న కానీ ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకపోవడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, జోగు మురళి కొమ్మగళ్ళ మచ్చగిరి, గంగాపురం నర్సింహులు, గుర్కు ప్రశాంత్, గూగుల కృష్ణ పాల్గొన్నారు.

## బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన

### - అప్సా ఆధ్వర్యంలో ఎక్స్ పోజర్ విజిట్

**సికింద్రాబాద్ జనవరి 22 (ప్రజామంటలు):** బాలల హక్కుల ఉల్లంఘనకు ఎవరైన ప్రయత్నిస్తే వారు చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని రాష్ట్ర బాలల హక్కుల కమిషనర్ దేవయ్య అన్నారు. శనివారం అప్సా ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రాంగోపాల్ పేట డివిజన్లోని వెంగళ్ రావు నగర్ బస్తీకి చెందిన 8,9,10 వ తరగతులను చదువుతున్న 20 మంది విద్యార్థులను ఎక్స్ పోజర్ విజిట్ లో భాగంగా అమీర్ పేట లోని శిశువిహార్కు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన



కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ దేవయ్య చిన్నారులకు బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, బాలల హక్కుల ఉల్లంఘనలపై ఫిర్యాదులు వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారికి ఎవరైన వివాహాలు జరపాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దేవయ్య హెచ్చరించారు. బాలల హక్కుల భంగం కలిగే విధంగా ఎవరైన ప్రయత్నిస్తే ప్రజలు 1098 టోల్ఫ్రీ హెల్ఫ్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అప్సా కో ఆర్డినేటర్ ఎం. బస్వరాజ్, మొబిలైజర్ ఎన్.శోభ, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకం అమలుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక

**జనగామ జనవరి 22 (ప్రజామంటలు):** దళిత బంధు పథకం అమలుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని జిల్లా కలెక్టర్ శివలింగయ్య నివేదించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో దళిత బంధు పథకం అమలుకు చేపట్టవలసిన పలు అంశాలను కరీంనగర్ నుండి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రామకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ ఫ్రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నివేదిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 మంది లబ్దిదారులకు దళితబంధు అమలు అయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఫిబ్రవరి 5లోపు ప్రతి నియోజకవర్గంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి మార్చి 7 లోపు యూనిట్ల గ్రౌండ్కు పూర్తికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వీడియో



కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి డిఆర్డిఏ పిడి రామ్ రెడ్డి, ఘన్పూర్ జనగామ ఆర్డీవోలు కృష్ణవేణి మధుమోహన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే, జెడ్పీటిసి

**చిల్పూర్ జనవరి 22 (ప్రజామంటలు):** మండలం లోని ఫతేపూర్ గ్రామానికి చెందిన మండల వైస్ ఎంపీపీ భూక్య సరిత భర్త భూక్య నర్సింహా కు శస్త్రచికిత్స చేయించుకొనుట నిమిత్తం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో, రాష్ట్ర రైతుబంధు చైర్మన్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి



సహాకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ముందస్తు చెల్లింపులుగా నాలుగు లక్షల రూపాయల విలువైన ఎల్వోసీని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తో కలిసి పాగాల సంపత్ రెడ్డి భూక్య నర్సింహా కి హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అందించినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీసీసీబీ డైరెక్టర్ గుండ్రేటి రాజేశ్వర్ రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవస్థానం కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ బొమ్మిశెట్టి బాలరాజు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ రంగు రమేష్, గుగులోత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 'సాక్షి సంతకం' పాత్రికేయులకే అంకితం

### రచయిత, పాత్రికేయుడు జనార్ధన్

**జగిత్యాల జనవరి 22 (ప్రజామంటలు):** సమాజ నిర్మాణంలో భాగమై పాత్రికేయ వృత్తిలో చేరానని సంపాదకీయం లో విశ్లేషణాత్మక సంకలనాలను రాసి వాటన్నిటినీ సాక్షి సంతకంతో సంక్షిప్తం చేశానని దీన్ని పాత్రికేయులకే అంకితం చేస్తున్నానని ఎడిటర్, రచయిత దేవరశెట్టి జనార్ధన్ అన్నారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్లో సాక్షి సంతకం పుస్తకం పలువురు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ.... తన చేతుల మీదుగా ఎన్నో రచనలు వెలుగుచూశాయన్నారు. లాక్ డౌన్ సమయంలో అందరూ ఇండ్లకే పరిమితమయ్యారు. ఇదే సమయంలో సమాజ హితాని ఆశిస్తూ ఎన్నో రచనల్ని చేశానన్నారు. వీటన్నింటిని కూడికరించి సాక్షి సంతకం తో మీముందుకు తెచ్చానని దీనిపై అందరి అభిప్రాయాలను ఆశిస్తున్నానని దీన్ని పాత్రికేయులకు అంకితం చేస్తున్నానని జనార్ధన్ అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... ఓ పాత్రికేయుడిగా, సంపాదకుడుగా జనార్ధన్ రచనలు సమాజ హితానికై తోడ్పడ్డాయన్నారు. వృత్తిలో ఆదరక, బెదరక, నిజం నా ఇజం అంటూ నిర్భయంగా వార్తలు రాసి జనార్ధన్ ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నాడని అన్నారు. పాత్రికేయ వృత్తిలో ఉండి తన రచనలను పాత్రికేయులకు అంకితం చేయడం సంతోషాదయకమని అన్నారు.



సంపూర్ణ ఆరోగ్యంతో మరిన్ని మంచి రచనలను తేవాలని ఈ దిశగా ఆ దేవుడు సహకరించాలని శ్రీనివాసరావు కోరారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ టి.వి. సూర్యం మాట్లాడుతూ.... సాక్షి అంటేనే వాంగ్మూలం అని ఇలాంటి సునిశిత అంశాలతో రచన చేసిన జనార్ధన్ రచనను చదవాల్సిందేనని సూర్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితి వేత్త నల్లాల లక్ష్మీరాజమ్, సిరిసిల్ల రాజేంద్రశర్మ, శ్రీనివాస్, నాగరాజుతోపాటు పలువురు ఉన్నారు.

### రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో

# కేటీఆర్ డ్రామాలు

### 8 ఏళ్లుగా కేంద్రానికి ఎందుకు వత్తాసు పలికారో

**హైదరాబాద్,జనవరి22:** రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో కేటీఆర్ డ్రామాలు మొదలు పెట్టారని వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఏండ్లుగా కేంద్రానికి వంతపాడుతూ.. ఇప్పుడు కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడటం చూస్తుంటే అందరికీ నవ్వు వస్తుందని ఆమె అన్నారు. తెలంగాణకు కాకుండా మహారాష్ట్రకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేసినప్పుడు మాట్లాడకుండా.. ఇప్పుడు మాట్లాడటమేంటని ఆమె ప్రశ్నించారు. 8 ఏళ్ళుగా కేంద్రానికి వంతపాడుతూ 2014లోనే రావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇంకా మంజూరు చేయట్లేదని,కొత్త లేన్లు వేస్తలేరని ఇప్పుడు డ్రామాలు మొదలెట్టారా చిన్నదొరా 3 ఏండ్ల క్రితమే కేంద్రం తెలంగాణకు కాకుండా మహారాష్ట్రకు మంజూరు చేసినప్పుడు కాకుండా ఇప్పుడు నెత్తికొట్టుకుని నవ్వులపాలు కాకు' అని షర్మిల ట్వీట్ చేశారు. కేసీఆర్ సర్కార్ పై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. ప్రస్తుతం జరగుతున్న ఫీవర్ సర్వేపై ట్విట్టర్ వేదికగా ఆమె కేసీఆర్ప్రభుత్వాన్ని నిదీసింది. ఏ చిన్న సమస్య అయినా ఈ మధ్యన ట్విట్టర్ ద్వారా కేసీఆర్ సర్కార్ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికి ఫీవర్ టెస్టులు చేసే హెల్త్ వర్కర్ల ప్రాణాలంటే పట్టింపు లేదా? వాళ్ళ ప్రాణాలు లెక్క లేదా? చీర కొంగులు.. కర్చీపులు కట్టుకొని సర్వే చేయాల్నా?కనీసం వాళ్లకు మాస్క్ లు, శానిటైజర్ల్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందా ప్రభుత్వం? ప్రజల ప్రాణాల కోసం హెల్త్ వర్కర్లు వారి ప్రాణాలను రిస్క్ లో పెట్టుకొని పనిచేస్తున్న హెల్త్ వర్కర్లకు .. ఫ్రంట్ లైన్ వారియర్లకు మాస్క్లు.. శానిటైజర్లతో పాటు .. వారికి ఈ కరోనా కాలంలో జీతంతో పాటు స్పెషల్ బోనస్ ఇవ్వాలని,వారికి కరోనా సోకితే స్పెషల్ ట్రీట్మెంట్ .. ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం అంటూ షర్మిల ట్విట్ చేశారు.



శనివారం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్రావుకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఏఈవో బుద్ధి శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు.

## విశాఖ ఏజెన్సీలో చలిపులి

### గజగజ వణుకుతున్న మన్యం

### విశాఖను కప్పేసిన మంచుదుప్పటి

**విశాఖపట్టణం,జనవరి22:** విశాఖ ఏజెన్సీని చలి గజగజలాడిస్తోంది. మన్యాన్ని మంచుదుప్పటి కప్పేసింది. ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం పడుతుండటంతో పొగమంచు దట్టంగా కమ్మేసింది. చింతపల్లిలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 7.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. చింతపల్లి ప్రాంతంలో సాయంత్రం 4 గంటల నుంచే చలిగాలులు మొదల య్యాయి. పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీబోర్డు వద్ద 10 డిగ్రీలు, అరకులోయ కేంద్ర కాఫీబోర్డు వద్ద 13 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మన్యంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత పడిపోయాయి. శీతలగాలులు వీస్తుండడం, మంచు దట్టంగా కురుస్తుండడంతో చలి తీవ్రత పెరిగి జనం గజగజ వణికిపోతున్నారు. శుక్రవారం చింతపల్లిలో 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

సాధారణంగా ఏజెన్సీలో డిసెంబరు నుంచి జనవరి రెండో వారం వరకు ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయిలో నమోదవు తుంటాయి. కానీ ఈసారి జనవరి మూడో వారం దాటుతున్నా చలి తీవ్రత తగ్గకపోగా మరింత పెరిగింది. సంక్రాంతి తరువాత కనిష్ఠ ఉష్ణోగ్రతలు పది డిగ్రీల కంటే తక్కువ నమోదు కావడం చాలా అరుదని ఏడీఆర్ తెలిపారు. ఇకపోతే విశాఖను దట్టమైన పొగమంచు ఆవరించింది. పొగమంచులో ప్రయాణీకులు తీవ్ర అవస్థలుపడుతున్నారు. ఈ నేపథ్యంలో... పలు విమానాలను దారి మళ్లించినట్లు, మరికొన్ని విమానాలను అధికారులు రద్దు చేసినట్లు విశాఖ ఎయిర్పోర్టు డైరెక్టర్ శ్రీనివాస్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఉదయం 9 గంటల తర్వాత విమాన రాకపోకలు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు.

# కర్నాటకలో పెరుగుతున్న కోవిడ్ కేసులు

### త్వరలోనే రోజూ లక్షమందికి తప్పదన్న ప్రభుత్వం

**బెంగళూరు,జనవరి22:** కర్నాటక రాష్ట్రంలో కొవిడ్ కేసుల పరంపర మరిన్ని రోజులు దూసుకుపోనుందని నెలాఖరు లేదా ఫిబ్రవరి తొలివారానికి ఏకంగా రోజూ లక్షమందికి కొవిడ్ పాజిటివ్ ప్రబలే అవకాశం ఉందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుధాకర్ ప్రకటించారు. కొవిడ్ టాస్క్ఫోర్స్ నిపుణుల అభిప్రాయం ప్రకారం రాష్ట్రంలో త్వరలోనే రోజూ లక్షమందికి పాజిటివ్ ప్రబలనుందన్నారు. అందుకు అనుగుణంగానే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోం దన్నారు. రెండు విడతలతో పోల్చితే థర్డ్వేవ్ పెను ప్రభావం చూపలేదన్నారు. కేసులు పెరిగాయని, అయితే వ్యాక్సినేషన్ వల్ల ప్రాణనష్టం తప్పిందన్నారు. అయినా నిర్లక్ష్యం చేయ రాదన్నారు. కొవిడ్ సోకితే పలు పరిణామాలు ఉంటాయని, ముందుజాగ్రత్తలు పాటించాల్సిందే అన్నారు. ఇకపోతే రాజధాని బెంగళూరులో కొవిడ్ కేసులు ఏమాత్రం తగ్గడం లేదు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 48,049మందికి పాజిటివ్ నిర్ధారణ కాగా బెంగళూరులోనే 29,068మంది ఉన్నారు. తుమకూరులో 2021, హా సన్లో 1889, మండ్యలో 1506, కల్బుర్గి 1164, బెంగళూరు గ్రామీణ 1036, ఉడుపి 1018, మైసూరు 915, దక్షిణకన్నడలో 897 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇతర జిల్లాల్లోనూ వందల్లో కేసులు నిర్ధారణ అయ్యాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 18,115 మంది డిశ్చార్జ్ అయ్యారు. 22 మంది మృతిచెందగా బెంగళూరులో ఆరుగురు, ఉడుపిలో నలుగురు, మైసూరులో ముగ్గురు, హావేరిలో ఇద్దరు, ఏడు జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. మిగిలిన జిల్లాల్లో మృతులు చోటు చేసుకోలేదు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 3,23,143 మంది చికిత్సలు పొందుతుండగా బెంగళూరు లోనే 2,23,580 మంది ఉన్నారు.

# జగన్ను నిద్ర లేపడానికే వచ్చాం

### ఎపిలో బుజ్జగింపు రాజకీయాలు తగవు

### బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్


**కర్నూలు,జనవరి22:** సీఎం జగన్ ను నిద్ర లేపడానికే వచ్చానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ అన్నారు.ఏపీ ప్రభుత్వం దమన కాండను చెప్పడానికే వచ్చానని, ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. ఏపీలో పోలీస్ స్టేషన్లు తగులబెట్టారు..పోలీస్ లపై దాడులు చేస్తున్నారు? అలాంటి వారిపై తక్కువ యాక్షన్ తీసుకొని బీజేపీ క్యాడర్ పై కేసులు పెడుతున్నారని అరుణ్ సింగ్ ఆరోపించారు. యూపీలో ఎస్పీ ప్రభుత్వంలో మతదాడులు జరిగేవి.. 2017లో ప్రజలు ఎస్పీ ప్రభుత్వాన్ని జనం ఎత్తేశారు. ఇది జగన్ గుర్తుంచుకోవాలన్నారు. వైసీపీని దించి బీజేపీని గద్దెనెక్కిస్తారన్నారు. అస్సాంలో కూడా కాంగ్రెస్ ఓటు రాజకీయాలు చేసినందుకు ఆ ఆ పార్టీని దించి బీజేపీకి అధికారం ఇచ్చారన్నారు. త్రిపురలో కూడా కమ్యూనిస్టులకు గుణపాఠం చెప్పారన్నారు. ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతాల్లో కూడా వారి బాలికలు బయటికి వచ్చే పరిస్థితులు ఉండవన్నారు. పాకిస్తాన్ గెలిచినప్పుడు సంబురాలు చేసుకుంటున్నారు. అన్ని మతాల అభివృద్ధిని కోరుతూ మోడీ పరిపాలిస్తున్నారు. జగన్ మోడీ పాలనను చూసి నేర్చుకోవాలంటూ చురకలు అంటించారు. ఎమ్మెల్యే చక్రపాణి తల్లిదండ్రులు మంచి పేరు ఎత్తారు.ఎమ్మెల్యే డబుల్ గేమ్ ఆడుతూ మసీదు నిర్మాణాన్ని ప్రోత్సహించారు. జగన్ అధికారంలోకి వచ్చే ముందు 3 వేల కి.మీ పాదయాత్ర చేసి జనంలోకి వచ్చారు. జగన్ అధికారంలోకి వచ్చాక జనంలోకి రావడం లేదు.ఎంపీ , ఎమ్మెల్యేలను కూడా కలవడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే సీఎం జగన్ తన లేబుల్ వేసుకుని ప్రచారం చేసుకుంటున్నారని అరుణ్ సింగ్ ఎద్దేవా చేశారు. ఆత్మకూరు ఘటనపై ప్రభుత్వం స్పందన లేదని రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ పేర్కొన్నారు. శ్రీకాంత్ రెడ్డిని హత్య చేయడానికి వచ్చిన వారిని వదిలి ఆయన పైనే హత్యాయత్నం కేసు పెట్టారన్నారు. గుడివాడలో కేసినో నడిపినా పోలీస్ వ్యవస్థ ఏమి చేయలేకపోయిందన్నారు. జగన్కి దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలన్నారు. దేశంలో ఎక్కడ ప్రభుత్వ వేతనాలు తగ్గించిన సందర్భాలు లేవన్నారు. ఏపీలో ఏమి చేసినా చెల్లుతుందని ప్రభుత్వం భావిస్తోందని సీఎం రమేష్ పేర్కొన్నారు.

# దేశంలో హిందువులకు ముప్పు ఎదురవుతోంది

### విజయవాడ ప్రజాగ్రహ సభతో చుక్కలు చూపాం

### బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహారావు

**కర్నూలు,జనవరి22:** దేశంలో హిందువులకు ముప్పు రాబోతుందని బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా కర్నూల్లో.. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. విజయవాడలో ప్రజాగ్రహ సభ ద్వారా నిద్ర లేకుండా చేసి శరణు ప్రభు అంటూ ఢిల్లీ వెళ్లాలా చేశామన్నారు. కర్నూలులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ పీఎఫ్ఐ వంటి సంస్థలు ఐఎస్ఐ కనుసన్నల్లో పనిచేస్తుందన్నారు. ఢిల్లీలో ఫీఎప్ఐ మత అల్లర్లు సృష్టించిందన్నారు. కేరళలోని ప్రొఫెసర్ చేతిని నరికేశారని జీవీఎల్ అన్నారు.పీఎఫ్ఐ ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తుందని జీవీఎల్ ప్రశ్నించారు. ఈ సంస్థను నిర్మూలించకుంటే పార్లమెంటులో పోరాడతామని తెలిపారు. 5 శాతం ముస్లింలు, ఒక శాతం క్రిస్టియన్లు ఉంటే ప్రతి వాడాలో మసీదులు, చర్చిలు నిర్మిస్తుందని ఎద్దేవా చేశారు. నరేగా నిధులతో వీటిని ఎలా నిర్మిస్తారని జీవీఎల్ ప్రశ్నించారు. అన్యమత సంస్థల ఆస్తులపై ఉన్న శ్రద్ధ హిందూ ఆస్తులపై ఎందుకు లేదన్నారు.లవ్ జిహాద్ చేస్తున్న పీఎఫ్ఐపై ఎందుకు చర్య తీసుకోలేదో చెప్పలన్నారు. మదర్సాలను మూసివేయాలని జీవీఎల్ అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆలయాలపై దాడులు పెరిగాయని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. ఆలయాలపై దాడులను వ్యతిరేకిస్తే బీజేపీ నేతలపై కేసులు పెడుతున్నారన్నారు. 80 శాతం హిందువులున్నా 20 శాతం ఉన్న మైనార్టీలకు రాజ్యాంగంలో రక్షణ కల్పించిందన్నారు. మైనార్టీలకు ఇక్కడ ఉన్న రక్షణ ఎక్కడా లేదని.. అయితే మైనార్టీల్లో అతి కొద్దిమంది తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారని.. మైనార్టీలు ఇది గుర్తించాలని



టీజీ వెంకటేష్ కోరారు. హిందువులకు న్యాయం జరిగినపుడు ప్రశ్నిస్తే మతోన్మాదం ముద్ర వేస్తారన్నారు. ఆత్మకూరులో తీవ్రవాద భావాలున్న వారు కొందరు పోలీస్ స్టేషన్పై దాడి చేశారన్నారు. హిందువులు, మైనార్టీలు అన్నదమ్ముల్లా బతకాలని టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. మైనార్టీలు సోదరులు అందరూ తప్పు చేయడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం నిలదొక్కుకొని ఉందంటే బీజేపీ ఆశీర్వాదం వల్లే అని గుర్తించాలన్నారు. మూడేళ్లు ముగిసిందని... బీజేపీ ప్రతి కార్యకర్త పోరాడాలని టీజీ వెంకటేష్ పిలుపునిచ్చారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఆలయాలపై దాడులు కొనసాగుతు న్నాయని పరిపూర్ణానంద స్వామి పేర్కొన్నారు. కడప జిల్లాలో టిప్పు సుల్తాన్ విగ్రహ ప్రతిష్ఠ చేయాలని యత్నించారన్నారు. కేరళ కూర్గ్లో కొండ జాతి గిరిజనులను టిప్పు సుల్తాన్ ఉచకోత కోశారని పరిపూర్ణానంద తెలిపారు. అలాంటి వ్యక్తి విగ్రహాన్ని పెట్టాలనుకున్న జగన్ ఆలోచన ఎలాంటిదో అర్థమవుతుందన్నారు. పీఎఫ్ఐ ప్రోత్సహంతో హిందువులు 98 శాతం ఉన్న ప్రాంతంలో మసీదు నిర్మించే ప్రయత్నం చేశారన్నారు. తుగ్లక్ సుల్తాన్, తుగ్లక్ బాద్షాలు తయారవుతున్నారని... ప్రభుత్వాన్ని దింపి తీరుతామన్నారు. జగన్కు జైల్లలో వేయడం ఆనవాయితీగా మారిందన్నారు. జైల్ భరో చేసి జైళ్లను నింపుదామన్నారు. హిందువులు అందరినీ కేసులు పెట్టి లోపల వేసినా సిద్ధంగా ఉండాలని పరిపూర్ణానంద పిలుపునిచ్చారు.



## బడా బ్యానర్స్‌లో రోషన్...

నిర్మల కాన్వెంట్ సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు రోషన్. ఈ చిత్రం అనంతరం కొంత గ్యాప్ తీసుకొని పెళ్లి సందడి సినిమాతో మరోసారి అలరించాడు ఈ యంగ్ హీరో. అయితే ఈ సినిమా అనుకున్నంతగా ఆశించకపోయినా రోషన్ నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయి. దీంతో వరుస ఆఫర్లు వరిస్తున్నాయి. తాజాగా వైజయంతి మూవీస్ బ్యానర్‌లో ఓ సినిమా చేసేందుకు రోషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇప్పటికే దీనికి సంబంధించి సన్నాహకాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాతో పాటు సితార బ్యానర్‌లోనూ ఓ చిత్రానికి రోషన్ సైన్ చేసినట్లు టాక్ వినిపిస్తుంది. త్వరలోనే ఈ రెండు చిత్రాలకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి.

## ఎలాగైతేనేం.. హిట్లు కొడుతున్నాడు

అక్కినేని నాగచైతన్యకు కాలం భలే కలిసొస్తోంది ఈ మధ్య. ఒకప్పుడు నిలకడగా విజయాలందు కోలేక బాగా ఇబ్బంది పడ్డ అతను.. కొన్నేళ్ల నుంచి వరుస హిట్లతో దూసుకుపోతున్నాడు. అయితే అతడి సినిమాలకు వస్తున్న టాక్తో పోలిస్తే అవి సాధిస్తున్న విజయాలు చాలా పెద్దవి. చివరగా అతను ఫ్లాప్ ఎదుర్కొంది సవ్యసాచి సినిమాతో. 2018లో విడుదలైన ఆ చిత్రం పెద్ద డిజాస్టర్ అయింది. ఆ తర్వాత మాత్రం చైతూకు ఫెయిల్యూర్ లేదు. తర్వాతి ఏడాది మజిలీతో కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ కొట్టాడు



చైతూ. ఆ సినిమాకు మంచి టాకే వచ్చినప్పటికీ.. అంత పెద్ద బ్లాక్బస్టర్ అయ్యే సినిమా మాత్రం కాదది. ఇందులో చైతూను మించి సమంత పాత్ర నటన హైలైట్ అయింది. ఆమె స్టార్ పవర్ రిలీజ్ టైమింగ్ కూడా తోడై సినిమా పెద్ద హిట్టయింది. ఇక చాలా యావరేజ్ మూవీ అయిన వెంకీ మామకు కూడా టైమింగ్ కలిసొచ్చి హిట్టయింది. ఇక గత ఏడాది విడుదలైన లవ్ స్టోరి సంగతి తెలిసిందే. ఈ సినిమాకు ఎక్కువగా నెగెటివ్ టాకే వచ్చింది. సమీక్షలు బాగా లేవు. ప్రేక్షకుల నుంచి కూడా మిశ్రమ స్పందనే వచ్చింది. అయినా ఆ సినిమా రిలీజ్కు ముందు హైప్ కరోనా సెకండ్ వేవ్ తర్వాత ప్రేక్షకులు క్రేజీ మూవీ కోసం చూస్తున్న టైంలో విడుదల కావడం బాగా కలిసొచ్చింది. వసూళ్ల పరంగా చూస్తే అది హిట్ మూవీనే. ఇక సంక్రాంతికి రిలీజైన బంగార్రాజుది మరో చిత్రమైన కథ. ఈ సినిమా చూసిన ఎవ్వరూ సంతృప్తిగా లేరు. సమీక్షలు ప్రతికూలంగా వచ్చాయి. మౌత్ టాక్ కూడా బాగా లేదు. కానీ సంక్రాంతికి పేరున్న సినిమాలేవీ లేని టైంలో రిలీజ్ కావడం పోటీగా వచ్చిన చిన్న సినిమాలకు బజ్ లేకపోవడం వాటికి టాక్ మరీ బ్యాడ్గా ఉండటం దీనికి కలిసొచ్చింది. టాక్తో సంబంధం లేకుండా ఏపీలో ఈ సినిమా భారీ వసూళ్లే రాబట్టింది. తెలంగాణలో వసూళ్లు తక్కువున్నప్పటికీ ఓవరాల్గా ఈ సినిమా సూపర్ హిట్ అనే చెప్పాలి. ఇలా చైతూకు కొన్నేళ్లుగా భలేగా కలిసొచ్చి వరుస విజయాలతో దూసుకెళ్లిపోతున్నాడు.

## దసరాతో మాలీవుడ్‌లో నానీకి క్రేజ్?

మల్లు అర్జున్ గా మాలీవుడ్ ప్రేక్షకుల అభిమానం చూరగొన్నాడు అల్లు అర్జున్. అతడి సినిమా వస్తోంది అంటే మోహన్‌లాల్ .. మమ్ముట్టి లాంటి స్టార్లకు సైతం తమ సినిమాలను రిలీజ్ చేసేందుకు



ఆలోచిస్తున్నారు. దేవుడు నడియాడే గడ్డపై అంత గొప్ప ఫ్యాన్ ఫాలోయింగ్ ని ఆస్వాధిస్తున్నాడు బన్ని. ఆ తర్వాత మన స్టార్లంతా మాలీవుడ్‌లో సత్తా చాటేందుకు ఎవరికి వారు ప్రత్నిస్తున్నారు. అక్కడ కూడా పెద్ద మార్కెట్‌ని సంపాదించుకోవాలనే తహతహ ప్రణాళికల్లో కనిపిస్తోంది. ప్రభాస్ .. రానా లాంటి స్టార్లకు ఇప్పుడు మాలీవుడ్ లో ఫాలోయింగ్ ఉంది. తదుపరి నేచురల్ స్టార్ నాని కూడా మాలీవుడ్ మార్కెట్లో గ్రిప్ పెంచుకోవాలన్న తపనతో ఉన్నాడు. నాని నటిస్తున్న తదుపరి చిత్రం దసరాలో ఓ మాలీవుడ్ యువనటుడు కీలక పాత్రలో నటిస్తారని తెలుస్తోంది. యువ చిత్రనిర్మాత శ్రీకాంత్ ఓదెల రూపొంది స్తున్నారు. పల్లెటూరి తెలంగాణా డ్రామాతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో నాని నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రలో కనిపిస్తారు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. తాజా సమాచారం మేరకు.. మలయాళ యువనటుడు రోషన్ మాథ్యూ ఇందులో కీలక పాత్రను పోషించనున్నారు.

### ఆకట్టుకుంటున్న 'కృష్ణ వ్రింద విహారి'

## ఫస్ట్‌లుక్ పోస్టర్

యంగ్ హీరో నాగ శౌర్య నటిస్తున్న తాజా చిత్రానికి 'కృష్ణ వ్రింద విహారి' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేసి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను వదిలారు. నేడు ( జనవరి 22 ) హీరో నాగ శౌర్య పుట్టినరోజు. ఈ నేపథ్యంలో ఆయన హీరోగా సొంత బ్యానర్ బ్యానర్ ఐరా క్రియేషన్స్ పై ఉషా మూల్పూరి కొత్త చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి అనిష్ ఆర్. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. నాగ శౌర కెరీర్‌లో 22వ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇక నాగశౌర్య పుట్టిన రోజు సందర్భంగా తాజాగా ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేయగా.. చాలా ట్రెడిషనల్ అండ్ స్పిరిట్చువల్ లుక్‌లో ఉన్న శౌర్య ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఓ సాంగ్ చిత్రీకరణ మినహా ఇప్పటికే షూటింగ్ మొత్తం పూర్‌ఖైందట. శిర్లే సేటియా ఈ చిత్రం ద్వారా హీరోయిన్‌గా తెలుగు



## తల్లయిన ప్రియాంక చోప్రా!

నిక్–ప్రియాంక దంపతులు బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా గుడ్‌న్యూస్ చెప్పింది. సరోగసీ విధానం ద్వారా బిడ్డకు జన్మనిచ్చినట్లు వెల్లడించింది. ఈ సమయంలో తమకు ప్రైవసీ ఇవ్వాలని అభిమానుల్ని కోరింది. 2018లో ఈమె అమెరికన్ పాప్ సింగర్ నిక్ జొనాస్‌ను పెళ్లి చేసుకుంది. ఈ జనవరిలో ప్రియాంక ఇచ్చిన ఇంటర్వ్యూలో



పిల్లల గురించి అడగ్గా ఆసక్తికర సమాధానమిచ్చింది. పిల్లలు, కెరీర్ ను తను బ్యాలెన్స్ చేసుకోగలనని చెప్పింది. ప్రియాంక నటించిన 'ద మ్యాట్రిక్ 4' సినిమా గతేడాది ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈమె నటించిన హిందీ సినిమా 'ద వైట్ టైగర్'.. నెట్?ఫ్లిక్స్?లో రిలీజైంది. ప్రస్తుతం 'సిటాడెల్' అనే టీవీ షోలో నటిస్తోంది. 'టెక్స్ట్ ఫర్ యూ' సినిమాలోనూ నటిస్తూ ప్రియాంక బిజీగా ఉంది.

## దేవి తగ్గట్లేదుగా...

దేవిశ్రీప్రసాద్.. టాలీవుడ్ సంగీత ప్రపంచంలో ఓ రాక్ స్టార్. ఈయన పాట చేశారంటే అది ట్రెండ్ సెట్టర్ గా నిలవాల్సిందే. అంతా దేవి సంగీతానికి క్రేజ్ ఏర్పడింది. మెలోడీలైనా ఐటమ్ సాంగ్ లైనా దేవి మార్కు కనిపిస్తుంది. దీంతో ఆయన సంగీతం అందించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించినవి వున్నాయి. అంతలా దేవి మ్యూజిక్ సినిమా విజయంలో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే గత కొంత కాలంగా తమన్ రెచ్చిపోవడంతో దేవి మ్యూజిక్ మ్యాజిక్ జోరు కాస్త తగ్గింది. అల వైకుంఠపురములో బ్లాక్ బస్టర్‌తో ఎక్కడ విన్నా తమన్ మాట.. పాటే వినిపించడం మొదలైంది. ఏ స్టార్ హీరో సినిమా గురించి చర్చ మొదలైనా తమన్ పేరు ప్రథమంగా వినిపించడం మొదలైంది. అయితే ఆ లెక్కల్ని పుష్ప సరి చేసింది. ఈ సినిమాకు దేవి



అందించిన సంగీతం పాటలు ఓ రేంజ్ లో పాన్ ఇండియా వ్యాప్తంగానే కాకుండా వరల్డ్ వైడ్‌గా వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా శ్రీవల్లి... సామీ సామీ... సాంగ్స్‌కి క్రేజ్ పీక్స్కి వెళ్లిపోయింది. దీంతో దేవి క్రేజ్ ఒక్కసారిగా పెరిగి బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ భారీ పోటీ ఏర్పడింది. ఆ క్రేజ్ కి తగ్గట్టే దేవి డిమాండ్ చేయడం మొదలుపెట్టాడు. ప్రస్తుతం పుష్ప ది రూల్‌కి సంగీతం అందిస్తున్న దేవి శ్రీప్రసాద్ .. పవర్స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న భవదీయుడు భగత్ సింగ్‌కు సంగీతం అందించబోతున్నాడు. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతోంది. త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రానికి దేవి శ్రీప్రసాద్ భారీ స్థాయిలో పారితోషికం డిమాండ్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి.

## 'రాజా డీలక్స్'లో ప్రభాస్?

ప్రభాస్ జెట్ స్పీడ్‌లో సినిమాలు అంగీకరిస్తున్నారు. 'రాధేశ్యామ్'ను విడుదలకు సిద్ధం చేసిన ఆయన 'సలార్', 'ప్రాజెక్ట్‌కె', 'ఆదిపురుష్' చిత్రాలతో బిజీగా



ఉన్నారు. తాజాగా మరో సినిమాకు ఆయన సైన్ చేయనున్నట్లు సమాచారం.
మారుతి దర్శకత్వంలో ఓ బ్యూటిఫుల్ చిత్రం చేయనున్నారట. అయితే ఈ చిత్రానికి ప్రభాస్ అంగీకరించాల్సి ఉందట. ఆయన సై అంటే ప్రస్తుతం చేస్తున్న చిత్రాల గ్యాప్‌లో ఈ సినిమా పూర్తి చేస్తారని మారుతి సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం మారుతి కథ రాసే పనిలో ఉన్నారు. ఈ చిత్రానికి 'రాజా డీలక్స్' అనే టైటిల్ అనుకుంటున్నారని సమాచారం. ఈ చిత్రానికి దానయ్య, నిరంజన్‌రెడ్డి నిర్మాతలుగా వ్యవహరించనున్నారట.



## నా కల నెరవేరింది

**- పూజా హెగ్డే**

వరుస హిట్‌లందుకుంటూ జోష్ మీదుంది పూజా హెగ్డే. క్షణం తీరిక లేకుండా షూటింగుల్లో పాల్గొంటున్న పూజా కెరీర్ ప్రస్తుతం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. తనుంటే సినిమా హిట్ అనేంతలా పేరు తెచ్చుకుందీ బుట్టబొమ్మ. పేరుతో పాటు డబ్బులు కూడా బాగానే సంపాదించింది. ఈ మధ్యే ముంబైలో ఇల్లు కట్టుకున్న పూజా తాజాగా గృహప్రవేశం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక ఫొటో పోస్ట్ చేసింది. ఇందులో సంప్రదాయ దుస్తులు ధరించిన హీరోయిన్ చేతిలో కొబ్బరికాయను పట్టుకుని కూర్చుంది. 'ఇల్లు కట్టుకోవాలన్న నా కల నెరవేరింది. మీరు మీ అంతరాత్మను, శ్రమను నమ్ముతూ ఉండండి.. ఈ ప్రపంచమే మీతో ప్రేమలో పడుతుంది' అని రాసుకొచ్చింది. కాగా పూజా హెగ్డే 'ఒక లైలా' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది. 'ముకుందా' చిత్రంతో అందరినీ బుట్టలో వేసుకుంది. ఆచితూచి పాత్రలు సెలక్ట్ చేసుకుంటూ తక్కువ కాలంలోనే ఎక్కువ పాపులారిటీ సంపా దించిన ఈ భామ 'అల వైకుంఠపు రములో' సినిమాతో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది. ఇటీవల 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచలర్' చిత్రంలో కనిపించిన ఆమె ప్రస్తుతం 'బీస్ట్', 'ఆచార్య', 'రాధేశ్యామ్' సినిమాలు చేస్తోంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com